దివాల తీసిన కంపెని టీఆర్ఎస్... పేరు మార్చి బిఆర్ఎస్ ఏర్పాటు



2 లో..

# కరీంనగర్ వార్త



శుక్రవారం 23, డిసెంబర్ 2022 | 16 పేజీలు

# స్క్రాప్ లెక్కల్లో సైతం గోల్‌మాల్

పకడ్బందీగా పావులు కదుపుతున్న ఉన్నతాధికారులు

ఎన్‌పిడిసిఎల్ స్కామ్‌లో తెరవెనుక ఉన్నదెవరు..?

2 లో..







**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తీగాలాగితే డొంక కదిలినట్లు... ఎన్‌పిడిసిఎల్ స్క్రాప్, స్కామ్‌లో దాగున్న ఒక్కొ చీకటీ కోణం వెలుగులోకి వస్తోంది. గత మూడు సంవత్సరాలుగా స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా కరీంనగర్‌లో మున్సిపాలిటీ అధికారులు కరెంట్ పోల్స్, కండక్టర్స్, ఇతర విద్యుత్ సామాగ్రీని తొలిగిస్తున్న విషయం తెలిసిందే. అయితే తొలగించిన ఈ స్క్రాప్‌ని లెక్కలతో సహా ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు అప్పజెప్పాల్సి ఉంటుంది. కానీ గడిచిన మూడు ఏండ్లలో తొలగించిన స్క్రాప్, స్టోర్‌కు చేరింది మాత్రము నామ మాత్రమే అని లెక్కలు చెప్తున్నాయి. కానీ ఈ విషయం ఏమి పట్టనట్లు ఇటు ఎన్‌పిడిసిఎల్, అటు మున్సిపాల్ అధికారులు వ్యవహారిస్తుండడమే పలు విమర్శలకు తావిస్తూ, అనేక అనుమానాలు సైతం రేకేత్తిస్తుంది. మున్సిపాల్ ఆద్వర్యంలో తొలగించిన స్క్రాప్ ఎక్కడుంది,ఎవరు అప్పజెప్పాలి అనే విషయాన్ని మాత్రం అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు.

అన్ని వర్గాల విద్యార్థులకు

## ఉచితంగా ఉన్నత విద్య

మంత్రి గంగుల కమలాకర్



8 లో..

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల పిల్లలకు సీఎం కేసీఆర్ పాలనలో ఉన్నతవిద్య అందుతుందని ,రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం, మొగ్దుమ్‌పూర్ శివారులో మహిళా వ్యవసాయ కళాశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు.

## సౌత్ స్టార్‌గా సింగరేణి

- 130 సంవత్సరాల చరిత్ర
- 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి
- దక్షణాధి రాష్ట్రాలకు కొంగు బంగారం

గోదావరిఖని, ప్రభాతవార్త: దక్షణాది రాష్ట్రాల కొంగు బంగారంగా సింగరేణి బొగ్గు గనుల సంస్థ విరాజిల్లుతోంది.



2 లో..

## స్వేచ్ఛాయుత వాతవరణంలో సెస్ ఎన్నికలు

- పోలింగ్, కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేయాలి
- 202 పోలింగ్ స్టేషన్‌లు..252 పోలింగ్ బూత్‌లు
- రేపు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వ పేజీలో...

# స్క్రాప్ లెక్కల్లో సైతం గోల్‌మాల్

**మొదటి పేజీ తరువాయి...**

స్క్రాప్ తొలగించే ముందు చేసిన లెక్కల్లో సైతం బారీగా గోల్‌మాల్ జరిగిందని వాదనలు సైతం వినిపిస్తున్నాయి.ఎస్టీమేషన్ చేసేటప్పుడే తక్కువ స్క్రాప్ ఉన్నట్లుగా నమోదు చేయడం వెనుక ఎవరి హస్తం ఉందో అనే విషయం మాత్రం బయట పడకుండా అధికారులు పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.దాదాపుగా వేల కిలోల్లో రావల్సిన స్క్రాప్‌ను తగ్గించి ఎస్టీమేషన్ చేసి వివరాలు నమోదు చేసినట్లు సమాచారం.అయితే ఇప్పుడు ఇన్ని సంవత్సరాల తరువాత మొదట చేసిన స్క్రాప్ ఎస్టీమేషన్ లెక్కలు తప్పు అని నిరుపించడానికి,అక్కడ(ఫీల్డ్ మీద) స్క్రాప్ ఉండదనే దీమాతోనే ఇదంతా పకడ్బందీగా పతకం ప్రకారం చేసినట్లు ఆరోపణలున్నాయి.ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్ట లేడాంటే ఇదేనేమో.ఎన్‌పిడిసిఎల్,మున్సిపాల్ అధికారులు జాయింట్‌గా చేసిన ఈ స్కామ్‌లో తెరవెనుక ఉన్నది ఎవరు అనే విషయాలు,ఉన్నతాధికారులు విచారణ జరిపితే మాత్రవే బయట పడే అవకాశలు కనిపిస్తున్నాయి.ఈ విషయం బయటికి రావడంతో అధికారులు వారీ తప్పును సరిదిద్దుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఎన్‌పిడిసిఎల్ ఉన్నతాధికారులు మాత్రం ఎస్టీమేషన్ చేసిన లెక్కల ప్రకారం,స్క్రాప్ వర్క్ ఆర్డర్లు తీసుకుంటామని చెబుతు చేతులు దులుపుకుంటున్నారు.

**స్క్రాప్ అమ్మాలంటే నిబంధనలు ఏం చెబుతున్నాయి..?**

నిబంధనల మేరకు ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కు చేరిన స్క్రాప్ డైరెక్టుగా అమ్ముకోవాడానికి వీలులేదు.మున్సిపాల్ ఆద్వర్యంలో తొలగించిన ఈ స్క్రాప్‌ను,మొదట ఎన్‌పిడిసిఎల్ అధికారులు ఎస్టీమేట్ చేసిన లెక్కల ప్రకారం వర్క్ ఆర్డర్లు క్రియేట్ చేసి స్టోర్‌కు హాండ్‌ఓవర్ చేయాల్సి




ఉంటుంది.స్క్రాప్ లెక్కల్లో ఏమైన తేడా కనిపిస్తే దానిపై విచారణ కూడా చేపడుతారు.అదేవిధంగా స్టోర్‌లో ఉన్న ఈ స్క్రాప్‌ని అమ్మలంటే బహిరంగ వేలం ప్రకటన ఇవ్వాల్సి ఉంటుంది.కానీ ఇక్కడ అదేమి జరగకుండానే స్క్రాప్ స్టోర్‌కి రాకుండానే మాయమవ్వడం వెనుక ఎవరి హస్తం ఉందనే విషయం ఇప్పటికి రహస్యంగానే ఉంది.మున్సిపాల్ ఆద్వర్యంలో తొలగించిన స్క్రాప్,పనులు పూర్తి అయినప్పటికి ఎన్‌పిడిసిఎల్ స్టోర్‌కి రాకుండా ఎక్కడ ఉందో అనే విషయాలకు మాత్రం ఆ శాఖల అధికారులే సమాధానం చెప్పాలి మరీ. ఈ స్కామ్‌పై సమాగ్రా విచారణ జరిపితేనే మున్సిపాల్,ఎన్‌పిడిసిఎల్ అధికారుల వాటా ఎంత అనే లెక్కలు తేలనున్నాయి.ఈ విషయంపై రెండు శాఖల ఉన్నతాధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికి,వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం కొసమెరుపు.

# దివాల తీసిన కంపెని టిఆర్ఎస్...పేరు మార్చి బిఆర్ఎస్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి...**

**బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి అదరణ పోతుందని బిఆర్ఎస్ పార్టీని నామకరణం చేయడం జరిగిందని కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అరోపించారు.గురువారం సిరిసిల్ల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి పంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమవేశంలో ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ డిల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యలయం ప్రారంభిస్తే ఎవరు పట్టించుకోలేదన్నారు. సెస్ సంస్థ గతంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం కొసం ప్రారంబించుకోవడం జరిగిందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం నష్ట ఉబిలోకి తీసుక వచ్చి విద్యుత్ సంస్థలో కలపాలని ప్రయత్నం చేశారని అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో విపలం అయ్యరని అన్నారు.అవినితీకి పాల్పడిన వ్యక్తులను బలపరచడం జరిగిందన్నారు.సెస్ ఎన్నికల్లో బిజేపి బలపరచిన వ్యక్తులను గెలిపించాలన్నారు.రైతులకు రాయితిలను అందించడం లేదని అన్నారు.ఎరువులకు రాయితితో అందించడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియ బస్తాలను రాయితిలతో అందించడం జరుగుతుందని అన్నారు.రైతులకు సంక్షేమ పథకాలు అందించడం లేదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ బందిపోటుల రాష్ట్ర సమితి అని అన్నారు. కేసిఆర్ కుటుంబంలో కేటిఆర్,కవిత కేంద్ర ప్రభుత్వంపై విమర్శించడం తప్ప ప్రజలకు సంక్షేమ పాలన అందించడం లేదని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో తిరిగిన వారిని ప్రక్కన పెట్టిన నాయకుడు కేసిఆర్ అని అన్నారు.సెస్‌లో అవినీతి పాలన చేయడం జరుగుతుందని అరోపించారు.సెస్‌లో కాంట్రాక్టరల చేతిలోకి వెళ్లిందని అన్నారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయలేదని అన్నారు.దివాల తీసిన కంపెనిలు బోర్డు మార్చినట్లు టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా అవతరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బ్రెడ్‌రూం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం లేదని అన్నారు.లాభాలో ఉన్న సెస్ సంస్థ లాభలో ఉంటే నష్టలోకి తీసుకవచ్చారని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పతాప రామకృష్ణ ,రాణి రుద్రమ దేవి,మాజి మున్సిపల్ చైర్మన్ అడెపు రవీందర్, సెస్ అభ్యర్థులు సుభాష్ రావు,నాయకులు గోపి,వేణు,అవునూరి రమాకంత్,కౌన్సిలర్ భాస్కర్, వేణు, విష్ణు,గౌడ వాసు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛయుత వాతవరణంలో సెస్ ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి...**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త: సెస్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ స్వేచ్ఛాయుత వాతవరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు, పోలింగ్ పర్సన్స్ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఈ నెల 24న సెస్ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోలింగ్ ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట సహకార సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా చూడలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 202 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలోని 252 పోలింగ్ బూత్‌లలో మొత్తం 87,130 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినియోగించుకోనున్నందున ఏర్పాట్లను పకడ్బందీగా చేయలన్నారు. సాయంత్రంలోగా పోలింగ్ పర్సన్స్ తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పోలింగ్ పర్సన్స్‌కు సకాలంలో బోజనం అందేలా సెస్ అధికారులు ఏర్పాట్లు చేయలన్నారు. సెస్ ఎన్నికల పోలింగ్ పర్సన్స్‌లు సకాలంలో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరడంతో పాటు పోలింగ రోజు సకాలంలో పోలింగ్ ప్రారంబమయ్యేలా పర్యవేక్షించాల్సిన బాద్యత సెక్టార్ ఆఫీసర్లుగా నియమించిన మండల తహసీల్దార్‌లు, ఎంపిడిఓలదేనని కలెక్టర్ తెలిపారు. ఒక్కో తహసీల్దార్, ఎంపిడిఓలకు పదేసి చొప్పున ఎన్నికల పోలింగన కేంద్రాల పర్యవేక్షణ బాద్యత ఇచ్చినందున ఎన్నికల పోలింగ్ రోజు క్షేత్రస్థాయిలో సెక్టార్ ఆఫీసర్లుగా ఉన్న ఎంపిడిఓ, తహసీల్దార్‌లు పోలింగ్ సజావుగా జరిగేలా చూడలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్, కన్ప్యూజన్ లేకుండ ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ నమోదు శాతం వివరాలు, పోలింగ్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఉన్నతాదికారులకు నివేదించాలన్నారు. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రంకు వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్‌ను విదించాలని తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సామాగ్రిని పంపిణీ రోజు ఎంతమంది పోలింగ్ పర్సన్స్ హజరయ్యారు అనే విషయాలను జిల్లా విద్యాదికారి, జిల్లా ఇంటర్మీడియట్



విద్యాదికారిలు నమోదు చేసి పోలింగ్ పర్సన్స్‌కు సంబందిత ఉత్తర్వులు అందేలా చూడలన్నారు. ఈ నెల 26న ఓట్ల లెక్కింపు చేపట్టనున్న నేపథ్యంలో కౌంటింగ్ ప్రాసెస్ ప్రణాళికపై కూడ ఈ నెల 23న సాయంత్రం లోగా తనకు నివేదించాలని ఎన్నికలక అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కోసం మీడియా కవరేజ్ కోసం మీడియా ప్రతినిధులకు అవసరమైన ప్రెస్ పాసులను సెస్ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.

**ఎన్నికలకు పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

సెస్ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా పోలీస్ ఆద్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఎక్కువ ఓటర్లు ఉన్నచోట, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో అదనపు ఫోర్స్‌ను మోహరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోసం మొత్తం 1100 మంది పోలీసులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కూడ ఎన్నికల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓలు శ్రీనివాసరావు, పవన్‌కుమార్, జిల్లా సహకార అధికారి బుద్ద నాయుడు, సెస్ ఎండి ఎస్ రామకృష్ణ, డిఈఓ రాదాకిషన్, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, డిటిఓ కొండల్‌రావు, డిడబ్ల్యూఓ లక్ష్మిరాజం, జిల్లా వైద్యాదికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, ఎడిఈ రఘుపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాదికారి మోహన్, ఎఓ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ స్టార్‌గా సింగరేణి

**మొదటి పేజీ తరువాయి...**






134 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ సంస్థ ఖమ్మం జిల్లా ఇల్లందు ప్రాంతంలో బొగ్గు గనులు వెలిశాయి. 1889వ సంవత్సరంలో తొలిసారి ఈ నల్ల బంగారం వెలుగులోకి వచ్చింది. భద్రాచలం శ్రీరాముని కల్యాణం వెల్లి వస్తున్న రామభక్తులకు వింత తరహాలో ఈ బొగ్గు వెలుగులోకి వచ్చింది. ఎడ్ల బండిపై భద్రాచలం పోయి వస్తున్న భక్తులు మార్గం మధ్యలో వంటలు చేసుకునేందుకు పెట్టుకున్న పోయి రాళ్లు ఎర్రగా మండుతూ కనిపించాయి. ఇది చూసిన భక్తులు అంతా రామమయం అనుకుంటూ పోతూ పోతూ ఈ ఘటన ఆ నోట ఈ నోట అప్పుడు బ్రిటీష్ పరిపాలనలో ఉన్న బ్రిటీష్ ప్రభుత్వానికి తెలుస్తుంది. అప్పుడు ఆ బ్రిటీష్ వారు విలియం కింగ్ అనే శాస్త్రవేత్తను ఆ ఇల్లందు ప్రాంతానికి పంపించగా, విలియం కింగ్ ఇచ్చిన సమాచారంతో చేసిన పరిశోధన ఫలితంగా అప్పుడు అది నల్ల రాకాసి బొగ్గుగా గుర్తించి ఇల్లందు ఏరియాలోని సింగరేణి అనే గ్రామంలో బొగ్గు గని తవ్వకాలు ప్రారంభించారు. ఇక్కడి నుంచి ప్రారంభమైన సింగరేణి కాలరీస్ సంస్థ ప్రస్థానం అంచెలంచెలుగా తారాస్థాయికి ఎదిగింది. తొలి దశలో బ్రిటీష్ హయంలో ఇంగ్లాండ్‌లో ప్రకటించిన పబ్లిక్ ఇష్యూ ద్వారా షేర్లు కొనుగోలు చేసి అప్పటి నిజాం సర్కారు ఆ తరువాత సింగరేణి సంస్థను సొంతం చేసుకున్నారు. అప్పటి వరకు దక్కన్ సంస్థ పేరును పూర్తిగా సింగరేణి కాలరీస్ సంస్థ అని ప్రభుత్వ రంగ సంస్థగా వస్తుంది. రామ భక్తుల నుంచి వెలుగోలకి వచ్చిన బొగ్గు గనుల సంస్థ దేశంలో అతి ప్రాముఖ్యత కలిగిన సంస్థలలో ఒకటిగా నిలిచింది. 8వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నుంచి 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించే స్థాయికి ఎదిగింది. దాదాపు 350 మంది కార్మిఉల నుంచి ప్రారంభమైన సింగరేణి కార్మికుల సంఖ్యకు ఒక దశలో 1,16,234 మంది కార్మికుల స్థాయికి చేరింది. ఉత్పత్తి, ఉత్పాదకతతోపాటు సంస్తలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న బొగ్గు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి సాధించేందుకు భూ ఉపరితల గ నులు (ఓపెన్ కాస్టు) బొగ్గు గనులు ప్రారంభించి ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, చైనా, రష్యా లాంటి దేశ విదేశాలలోని భారీ వాహనాలు తెప్పించి బొగ్గు ఉత్పత్తి సాగిస్తున్నారు. సింగరేణిలో ప్రస్తుతం 24 ఓపెన్ కాస్టు గనులు ఉన్నాయి. సంస్థలో సాధించే 2.30లక్షల టన్నులలో ఓపెన్ కాస్టు గనుల నుంచి దాదాపు 80 నుంచి 90శాతం బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన అడ్యాల ప్రాజెక్టులో సాహసోపేతమైన విజ్ఞానంతో ఉత్పత్తి సాధిస్తున్నారు. సింగరేణి సంస్థ మెనేజింగ్ ఇంజనీర్లకు దేశ విదేశాలలో ఎప్పటికప్పుడు శిక్షణలు ఇస్తున్నారు. సంస్థలో కార్మికుల నుంచి చైర్మన్ వరకు అంతా ఒక్కటేనని ఒకే సంస్థ ఒకే కుటుంబం అనే నినాదంతో సింగరేణి సంస్థ ముందుకు పోతుంది.



# ఏఈని నియమించాలి-బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల

*రామగిరి, డిసెంబర్22, ప్రభాతవార్త*

రామగిరి మండలంకు గత నెల రోజులుగా విద్యుత్ ఏఈ లేరని, గ్రామాల్లో విద్యుత్, వివిధ సమస్యలు తలెత్తున్నాయని వేంటనే నూతన ఏఈని నియమించాలని మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గురువారం డిమాండ్ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఇటీవలే మండల విద్యుత్ ఏఈ సస్పెండ్ అయ్యారని అన్నారు. ఈక్రమంలో మండలంకు ఏఈ లేకపోవడంతో మంథని డీఈ అదనపు బాధ్యతలతో రామగిరి మండలంలోని విద్యుత్ ఏఈ బాధ్యతలను పర్యవేక్షింస్తున్నారని తెలంస్తోందన్నారు. ఈక్రమంలో పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం ఇబ్బందులు వస్తాయని, అలాగే అదనపు బాధ్యతలు నిర్వర్తించేది కూడా మంథని డీఈ కావడం ఈ రామరిగి మండలంపై పూర్తి స్థాయిలో సమయం కేటాయించడంలో అనేక ఇబ్బదులు తలెత్తు తాయని అన్నారు. అసలే యాసంగి పంట సీజన్ ఈసమయంలో విద్యుత్ ఏఈ పూర్తి స్థాయిలో పని చేయ్యాల్సిన అవసరం ఉంటుంది. రైతుల యాసంగి పంటల సాగులో



తలెత్తే తక్షణ విద్యుత్ సమస్యల పరిష్కారించడంకు విద్యుత్ ఏఈని నియామించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని అన్నారు. ఇప్పటికే గృహాల్లోకి విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పాడుతూ అనేక ఇబ్బదులు పడుతున్నారని అన్నారు. వేంటనే మండలంలకు నూతన విద్యుత్ ఏఈని నియమించాలని మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు.

## జీయంల చేతుల మీదుగా అవార్డుల ప్రధానం

*రామగిరి, డిసెంబర్22, ప్రభాతవార్త*



నేడు శుక్రవారం సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో ఆర్జీ3. ఏపిఎల్లో పనిచేస్తున్న కార్మికులకు, అధికారులకు జీయంలు అవార్డులను ప్రధానం చేయనున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఆర్జీ3 సివిల్ ఎస్ఈ పివిఎన్ పద్మరాజు, ఓసిపి2లోని చిందం శ్రీనివాస్ ఈపి ఆపరేటర్, అదే విధంగా ఏఎల్పిలోని ఎక్స్ క్యూటీవ్ ఇంజనీరు అభిషేక్, అప్పల లక్ష్మినారాయణ హెడ్ ఓవర్మెన్లకు, నేడు సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో ఆర్జీ3. ఏపిఏ జీయంలు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్వికె శ్రీనివాస్ల చేతుల మీదుగా అవార్డులను అందుకోనున్నారు.

## ఉపాధి హామీ పనుల్లో మహిళలకు తీవ్రగాయాలు

*కోనరావుపేట,ప్రభాతవార్త*



పొట్ట కూటికోసం శరీరం సహకరించకున్న ఉపాధి హామీ పనులకు వెళ్లిన మహిళ ప్రమాదానికి గురై మంచం పట్టిన పట్టించుకునే వారే కరువయ్యారు. నెల రోజులుగా కదలలేని దయనీయ స్థితిలో ఉన్న బాధితురాలకు ఈజీఎస్ అధికారులు అందించే ప్రథమి చికిత్స కూడా చేయించలేని పరిస్థితి. తెలిసిన వారి వద్ద బాధితురాలు తన పరిస్థితి విన్నవించుకోని బాధపడుతున్న ఘటన కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మేకల లక్ష్మి నెల రోజుల క్రితం గ్రామ చివరలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లింది. అక్కడ ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో చెట్టు నుంచి లక్ష్మి కిందపడింది. దీంతో ఆమె ఎడమ కాలికి తీవ్రగాయాలయ్యాయి. బాధితురాలు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంది. అయినప్పటికి ఉపాధి కూలీకి గాయాలు అయితే ఈజీఎస్ నుంచి అందించాల్సిన ఆర్థిక సాయం అందించడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కదలలేని స్థితిలో ఉన్న లక్ష్మి మెడికల్ బిల్లును ఎలా అందజేస్తుందని ఆవేధన వ్యక్తం చేసింది. ఈ విషయమై ఏపీవో శ్రీనివాస్ను వివరణ కోరగా ఉపాధి హామీ పనుల్లో కూలీకి గాయాలు అయిన విషయం తెలియదు అనడం విడ్డూరంగా ఉంది. ఈజీఎస్ మండలాధికారికి ప్రమాదం జరిగిన విషయం తెలియకపోవడం, తను విధుల పట్ల ఎంత నిబద్ధతో ఉన్నడో అర్థమవుతుంది. ఇప్పటికైనా ఈజీఎస్ అధికారులు స్పందించి, బాధితురాలకు మెడికల్ బిల్లులు అందించడంతో పాటు మెరుగైనా వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డాక్టర్ వెంటేశ్వర్ రావు కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

*పెద్దపల్లి,ప్రభాతవార్త :*

పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ వెంకటేశ్వరరావు సతీమణి ఇటీవల పరమపధించారు. పట్టణంలో స్థానిక ఆర్ ఆర్ గార్డెన్ లో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగఢ సానుభూతి తెలిపారు.

## పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి-శ్రీదేవి

*రామగిరి, డిసెంబర్22,ప్రభాతవార్త*



పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నేటి పిల్లలే రాబోయ్యే భావిభారత పౌరులని ఆర్జీ3 సేవాసమితి అధ్యక్షులు తన్నీరు శ్రీదేవి గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని స్థానిక డిస్పెన్సరీలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని నిర్వహించిన వెల్ బీ షో కార్యక్రమంకు అమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పిల్లల ఎదుగులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి పౌష్టికాహారంను అందివ్వాలన్నారు. అదే విధంగా ఈ పిల్లలే వచ్చే భావిభారత పౌరులని అన్నారు. అనంతరం పలువురు పిల్లలన్నీ అమె అభినందించారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, డాక్టర్ కళ్యాణి చక్రవర్తి, సీమా, పద్మ, జ్యోతిరెడ్డి, తదితరులున్నారు.

## ప్రచారంలో దూసుకపోతున్న దేవరకొండ తిరుపతి

### -సెస్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటా ప్రచారం

*కోనరావుపేట,ప్రభాతవార్త*



ఈ నెల 24న జరిగే సెస్ ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ పార్టీ బలపరిచే డైరక్టర్ అభ్యర్థి దేవరకొండ తిరుపతి దూసుక పోతు న్నాడు. గురువారం కోన రావుపేట మండలంలోని నిజామా బాద్, ధర్మారం, మల్కపేట, కోనరావుపేట, గోవిందరావుపేట తండాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తాను పదవిలో ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో లూజ్ పోల్స్ వేయించి, ఇండ్ల పై ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా సబ్సిడి పైనా ఇంటికి విద్యుత్ మీటర్ల అందజేశామన్నారు. అలాగే వ్యవసాయ రంగానికి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైనా సేవలందించామన్నారు. అలాగే ఈ సారి కూడా రైతులు, ప్రజలు ఆదరించి, మరోమారు ఆవకాశం కల్పిస్తే, మండల ప్రజలకు మరింతా సేవ చేస్తామన్నారు. తన బకెట్ గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, సర్పంచ్లు మంతెన సంతోష్, గుగులోతు రజిత, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, టీఆర్ఎస్ నాయకులు రాఘవరెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, మందాల శ్రీనివాస్, రమణారెడ్డి, ధర్మపురి, జగన్నాయక్, లక్ష్మన్గౌడ్, లింబయ్య తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## మంథనిలో ఘనంగా జాతీయ గణితదినోత్సవం

*మంథని - ప్రభాతవార్త*



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని బాలిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఈ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అదేవిధంగా తరగతుల వారిగా జూనియర్, సీనియర్ క్విజ్పోటీలను నిర్వహించారు. విద్యార్థినిలచే తయారు చేసిన గణిత నమూనాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలురకాల గణిత నమూనాలను విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రసంగాల పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు కనుకయ్య బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు గీట్ల భరత్రెడ్డి, చౌడారపు శ్రీనివాస్, ఎం. శారద, డి. స్వరూప, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, రాజమౌళి , శేషాద్రి, అరుణ, సీమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రోఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటుకు విశ్వబ్రాహ్మణుల వినతి

*మంథని - ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన వ్యూహాకర్త ప్రోఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మంథని పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణంలోని విశ్వబ్రాహ్మణులు బుధవారం రాత్రి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు వినతిపత్రం అందించారు. స్థానిక రాజగృహాలో జడ్పీ చైర్మన్ను కలసిన విశ్వబ్రాహ్మణులు మంథని పట్టణంలోని ప్రధాన రహాదారిలో ప్రోఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకో వాలని వారు కోరారు. విజ్ఞప్తి మేరకు మంథని ప్రోఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ చైర్మన్ గ రైపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్య దర్శి మోదుపురం విజయ్ కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయ కులు పూసాల బాలాజీ, కొము రోజు వేణు, సిరికొండ నాగన్న, సత్యప్రకాశ్, సదానందం, నగేశ్, ప్రవీణ్, మి య్యా పురం శ్రీకా ంత్ పాల్గొన్నారు

BEFORE THE HON'BLE DEPUTY
REGISTRAR OFCHITS/ARBTRATOR,
ERRAGADDA, AT HYDERABAD (SOUTH)
ABR.CF.NO: 251 OF 2022
BETWEEN:
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,
AMEERPET BRANCH, Represented by its Foreman/ Branch Manager.
....DISPUTANT
AND
MR.GUDA MAHENDER & OTHERS,
...OPPONENTS
01. MR GUDA MAHENDER S/o GUDA KISTAIAH, DOB:25/11/1989, OCC: BADLI WORKER, EMP CODE: 01239848, THE SINGARENI COLLIERIES COMPANY LIMITED, G D K 7 LEP., SEC.R G-II, PEDDAPALLI DISTRICT-505209., R/0 D.NO.D-1860, RAMESH NAGAR RAMAGUNDAR, GODAVARIKHANI, PEDDAPALLI DISTRICT-505209. MOB.No:8500107166.
02. MR SHAIK WASEEMAKRAM S/o SHAIK RAHMATHULLA, DOB:01/07/1989, OCC:OVER MAN, EMP.CODE:0126424, THE SINGARENI COLLIERIES CONPANY LINITED, G D K 2 INCL. , SEC, R.G.I1, PEDDAPALLI DISTRICT-505209., R/o Q.NO.SC2 48, SHARADA NAGAR COLONY, GODMAVARIKHANI RAMAGUNDAM, KARINAGAR-505209. NOB.No:9989414142.
03. MR BODDU NARSINGARAO S/o BODDU NURGAIAH, DOB:18/96/1966, W/AS GENERAL MAZDOOR, EMP CODE:01456474, THE SINGARENI COLLIERTES, COMPANY LIITED, GD K OC-II, SEC.R.G-11I, PEDDAPALLI DISTRICT-505209, R/o QR.NO.T2-656, TILAX NAGAR, GODAVARTKHANI, PEDDAPALLI DISTRICT-505209. MOB.No: 9502739753.
Please take notice that the above Dispute is filed against you of Rs. 1,46,144=00 (Rupees: one lakh forty six thousand one hundred and forty four only) and the same is Posted to 24-01-2023 for your appearance before the office of Deputy Registrar of Chit/Arbitrator, Erragadda, at Hyderabad (South) at 03.00 P.M. If you fail to attend this office of Deputy Registrar of Chits/Arbitrator on that day the matter will be heard and decided exparte.
//BY ORDER OF THE DEPUTY
REGISTRAR OF CHITS/ARBITRATOR//
R.CHAKRADAR,
ADVOCATE,
H.NO.6-1-295/1
PADMARAO NAGAR, SECUNDERABAD.

# ట్రినిటీలో ఘనంగా గణిత దినోత్సవం

## ట్రినిటి సీబీఎస్సీ స్కూల్ లో మాథ్స్ ఎక్స్పో



పెద్దపల్లి,ప్రభాతవార్త :

పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి సీబీఎస్సీ స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఘనంగా గణిత దినోత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి హాజరై మాథ్స్ ఎక్స్పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ రామానుజన్ తన జీవితంలో ప్రతిదాన్నీ అంకెలు, సంఖ్యలతోనే చూశారు. ఏది మాట్లాడినా,ఏం చేసినా అందులో లాజికల్ కోణాలు అందర్నీ ఆశ్చర్యపరిచేవి. ఎప్పుడో 130 ఏళ్ల కిందటి ఈ ప్రపంచమే ఆశ్చర్యపోయిన గణిత మేధావి ఇండియాలో పుట్టాడు. ఆయన ఆలోచనలు,చేసిన లెక్కలు,వేసిన ఫార్ములాలు అన్నీ అద్భుతమే, అసలు అలా ఎలా ఆలోచించగలిగాడు అని అంతా షాకయ్యేవారు. అందుకే గణితశాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత కేంద్ర ప్రభుత్వం ఆయన జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. 2012 నుంచి డిసెంబర్ 22ను మనం నేషనల్ మ్యాథమెటిక్స్ డేగా జరుపుకుంటూ శ్రీనివాస రామానుజన్‌ను గుర్తు చేసుకుంటున్నాం అని అన్నారు. అనంతరం మాథ్స్ ఎక్స్పోలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రత్నమాల,వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్,మంత్రి కొప్పుల చిత్రపటానికి పాలాభిషేకం

వెల్గటూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలు ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు సొంత భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తూ ఉత్వర్వులు చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి గ్రామంలో సర్పంచ్ బోడకుంటి రమేష్,వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,పంచాయతీ పాలకవర్గం సిఎం కెసిఆర్,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం,పుష్ప అభిషేకం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీల్లో భవనాలు అద్దె ప్రాతిపదికన నడుస్తున్నాయని,మరికొన్ని పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరాయి.ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం శాశ్వత భవనాలు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోతుక్కారి శేఖర్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్,దొరిశెట్టి మల్లేష్,సురేష్,రాజయ్య,సంఘ రామయ్య,సతీష్,బొడ్డు సంతోష్,సురేష్,పోచయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాసరికి ఘనంగా సన్మానం

పెద్దపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ జిఓ విడుదల చేసిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా లోని పిఏసీఎస్ చైర్మన్‌లు,సిఈఓలు ఉద్యోగులు పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డినీ శాలువాతో సన్మానించి,స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్లు,సీఈఓలు, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా మమ్మల్ని పాంటించుకోలేదు సీఎం కేసీఆర్ మమ్మలిని గుర్తించి మాకు ఉద్యోగ భద్రత కల్పించిన సందర్భంగా ఆయనకు ఋణపడి ఉంటామని,రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే దాసరిని గెలిపించు కుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యపు మనోహర్‌రెడ్డి,గజవెల్లి పురుషోత్తం,మామిడాల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక సహాయం

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్రకు వెళ్లె విద్యార్థుల కోరిక మేరకు కేసీఆర్ సేవాదలం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా బొద్దుల మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూపాటు,విజ్ఞానంతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి 45 మంది విద్యార్థులు ఈనెల 23న విహార,విజ్ఞాన యాత్రకు వెళుతున్నందున వారికి అల్పాహారం కోసం విద్యార్థుల కోరిక మేరకు ఆర్థిక సహాయం చేశానన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహంకాళి తిరుపతి,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ కాంతయ్య, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ నాయకులు ఎర్రోళ్ల రాములు రేచనేని సతీష్ యాదవ్,రేవెల్ల రాజేశం,జెట్టి రాజ్య, లచ్చయ్య,ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లతో పాటు విద్యార్థినిలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యా నికేతన్‌లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్

పెద్దపల్లి,ప్రభాతవార్త :




ప్రముఖ గణిత శాస్త్రవేత శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గురువారం గాయత్రి విద్యా నికేతన్‌లో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించి,ప్రదర్శించిన పలు గణిత నమూనాలు,షార్ట్ కట్ మెథడ్స్,పజిల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. నిర్వహించిన పలు పోటీలలో విజేతలైన విద్యార్థులకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మ రక్షణకు కుంగ్‌ఫూ

### - కుంగ్‌ఫూలో విద్యార్థుల ప్రతిభ
### - డాక్టర్ నితిన్, మండల పశువైద్యాధికారి

చందుర్తి, ప్రభాతవార్త :

ప్రాథమిక పాఠశాల చందుర్తి విద్యార్థులు ఇటీవల హైదరాబాదులో



జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించిన బండి శ్రీనిత్య, ఇల్లందుల సహస్ర, ఇల్లందుల లాస్య, తోట సౌమ్యలను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, మండల పశువైద్యాధికారి డాక్టర్ నితిన్ కుమార్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ నితిన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా విద్యార్థినీలు కరాటే, కుంగ్‌ఫూ లాంటి యుద్ధ కళలను నేర్చుకోవాలని తద్వారా వారిలో ఆత్మస్థైర్యం, స్వీయ రక్షణ, ఏకాగ్రత, స్వీయ క్రమశిక్షణ, ఆధ్యాత్మిక కోణంతో కూడిన వ్యాయామం, ప్రధానంగా నిరాయుధ వ్యక్తిగత పోరాటపటిమ అలవడుతుందని, కుంగ్‌ఫూ వంటి యుద్ధ కళ ద్వారా పాటు అత్యంత తెలివితో ప్రత్యర్థిని మట్టి కరిపించడంలో సంపర్ణ స్వీయ సంసిద్ధత కలిగి ఉండి విజయం సాధిస్తారని, కుంగ్‌ఫూ లాంటి మార్షల్ ఆర్ట్స ద్వారా సాంఘిక వ్యసనాలైన మద్యం, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉంటారని, విద్యార్థినీ విద్యార్థులు యుద్ధకళలైన కరాటే, కుంగ్‌ఫూ లాంటి కళలపై ఆసక్తి పెంచుకొని అందులో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కడారి నరేష్, ర్యాకం రవి, రొండి చంద్రకళ, సాహితి, స్వప్న, మమత తదితరులు పాల్గొన్నారు.

## సెస్ డైరెక్టర్‌గా గెలిపిస్తే 300 విద్యుత్ బిల్లు మాఫీ చేస్తాం

చందుర్తి, ప్రభాతవార్త :



సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ చందుర్తి సెస్ డైరెక్టర్‌గా గెలిపిస్తే ప్రతి ఇంటికి 300 లోపు విద్యుత్ బిల్లులను మాఫీ చేస్తామని సెస్ డైరెక్టర్ అభ్యర్థి అల్లాడి రమేష్ ప్రకటన చేశారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మధ్యతరగతి ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు రమేష్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలోనే విద్యుత్ సమస్యలు లేని మండలంగా చందుర్తి మండలాన్ని తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. సెస్ వినియోగదారులు భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి సేవచేసే అవకాశం కల్పించాలన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో లేక పోవడం వల్ల అనుచరులు బినామీలు ప్రజలను పీడిస్తున్నారన్నారు. అల్లాడి రమేష్ గెలుపుతో అధికార పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్య్య, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, లక్కర్సు శశి కుమార్, సిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి బ్యాంకును సందర్శించిన ఎమ్మెల్సీ

సుల్తానాబాద్,ప్రభాతవార్త :

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్‌లో గల గోదావరి అర్బన్ బ్యాంకును ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్‌రావు గురువారం సందర్శించారు. బ్యాంకులో జరుగుతున్న లావాదేవీలు,కస్టమర్లకు అందిస్తున్న సేవలను తెలుసుకుని ఎమ్మెల్సీ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బ్యాంకులకు దీటుగా గోదావరి అర్బన్ బ్యాంకు అందిస్తున్న సేవలను తెలుసుకొని బ్యాంకు మేనేజర్ అంతటి సంతోష్ ను ఎమ్మెల్సీ అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సంతోష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఏరుకొండ తిరుపతి,రమేష్, మౌనిక, వరలక్ష్మి,శ్రావణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# మోడల్ స్కూల్లో గణిత శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ పాఠశాలలో విఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత అంశాలతో ఉపన్యాసం, చిత్రలేఖనం, రంగోళి, క్విజ్‌తో బాటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహణ కూడా కొనసాగింది. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారుచేసిన 150 గణిత నమూనాలతో ఏర్పాటుచేసిన మాథ్స్ ఫెయిర్ ప్రదర్శనలో అతిథులు జడ్పీటీసీ, ఎస్సై, విద్యాధికారి గార్లు ఆసక్తిగా తిలకించి, విద్యార్థులను గణిత నమూనాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో జడ్పీటీసీ గీకురు రవీందర్,



ఎస్సై దాస సుధాకర్‌లు మాట్లాడుతూ విద్యార్థి దశ అత్యంత విలువైనదని, పుస్తక పఠనంతో బాటు క్రీడలు, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గుర్తింపు పొందాలన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన గణిత దినోత్సవ పోటీ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇందులో మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణం అంతా విద్యార్థులు వేసిన గణిత రంగోళి ముగ్గులతో నిండిపోయింది.

## గణితం అవగాహనతో సులభం

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**



గణితం భోదనలో ఎప్పటికప్పుడు కొత్త పద్దతులు భోదకులు ఉపయోగించినప్పుడే విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కళాశాల సమావేశ మందిరంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణిత భోదనలో నిష్ణాతులైన అధ్యాపకులను హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా సన్మానించారు.అనంతర ఆయన మాట్లాడుతూ గణిత సమస్యలను తేలిక చేసేందుకు నేతాజీ కాలేజి ప్రిన్సిపల్ గంగాధర్ రూపొందించిన భోదన పద్దతులను అభినందించారు.ప్రస్తుత పోటీని తట్టుకోవడానికి కొత్త విధానాలను అన్వేషించి గణిత అద్యాపకులు అమలు చేసినప్పుడే విద్యార్థులు ప్రతిభను చాటుకొనే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నేతాజీ కాలేజీ కరస్పాడెంట్ సింగం భాస్కర్,ప్రిన్సిపల్ గంగాధర్,టీబీసి మహిళా జేఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,అధ్యాపకులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ దినపత్రిక రిపోర్టర్ మృతి

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన సహారా ఉర్దూ పత్రిక పాత్రికేయుడు హాఫీజ్ అబిద్ (45) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట తెరాస పార్టీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మూజాహిద్,కౌన్సిలర్ పంబాల రామ్‌కుమార్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు రాజ్‌కుమార్,నాయకులు ఉన్నారు.అంతకుముందు పలువురు పాత్రికేయులు అభిద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## తపోవన్ హైస్కూల్‌లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని బైపాస్ రోడ్‌లోని తపోవన్ హైస్కూల్ లో ఘనంగా మాథ్యమెటిక్స్ డేను జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గణితంలో మెలుకువలను గణిత ఉపాధ్యాయులు వివరించారు.విద్యార్థులకు గణిత శాస్త్రంలో క్విజ్,సెమినార్లు నిర్వహించడం జరిగింది.తదుపరి కేక్‌కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కరస్పాడెంట్ అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో కరస్పాడెంట్ అనుమల్ల శ్యామ్,ప్రిన్సిపల్ శ్వేత,గణిత ఉపాధ్యాయులు సుధాకర్,స్వర్ణ,శ్వేతా,కల్చరల్ ఇంచార్జీ రాజేశ్ పాల్గొన్నారు.

## అలరించిన బచుపన్ ప్లే స్కూల్ గణిత దినోత్సవ వేడుకలు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**




ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని బచుపల్ ప్లే స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణిత అంశాలపై ప్రదర్శనలో ఉంచారు.విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆహుతులు ఆసాంతం పరిశీలించి విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి విషయాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్‌రెడ్డి,రాణీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



గణిత దినోత్సవ సందర్భంగా శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు.శ్రీ శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు క్విజ్ ఫోటోలు,ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.పిల్లలందరూ గణితంకు సంబంధించి ప్రయోగాల గురించి తోటి పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి మాథ్యమెటిక్స్ టీచర్ మధుకర్,వినోద్,జానకీరాం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్విజ్ పోటీలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిసందర్భంగా గణిత శాస్త్రంలో




క్విజ్ పోటీలను గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నాగభూషణం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. కరుణ బహుమతులను అందజేశారు. క్విజ్ మాస్టర్‌గా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నాగభూషణం వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా సమత, సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రభీయా, చలపతి, జలీల్, శారద, పుష్పలత, జయలక్ష్మి, రేణుక, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**కోనరావుపేట, ప్రభాతవార్త**

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు తెలిపారు. గురువారం పాఠశాల అవరణలో జాతీయ గణిత దినోత్సవం పురష్కరించుకోని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత పితామహుడుగా పిలువబడే రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులు తయారు చేసి వివిధ మోడల్స్ ప్రదర్శన పలువురిని అకట్టుకున్నారు. నిత్యజీవితంలో గణితం అవశ్యకత పై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, భాస్కర్‌లు ఉన్నారు.

## ఘనంగ గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

మండలంలోని పెగడపల్లి, నామాపూర్ జిల్లా పరిషత్, మోడల్, కస్తూరిభా పాఠశాలలో గురువారం ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య మాట్లాడుతూ భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు రామానుజన్ అని అన్నారు. రామానుజన్ సంఖ్య ఆయిన 1729 ఆకారంలో విద్యార్థులు కూర్చిండి గణిత శాస్త్రంపై తన అభిమానాన్ని చాటారు. గణితాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని గణిత శాస్ర ఉపాధ్యాయులు లచ్చయ్య



విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ సుంకరి రవి, నామాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, కస్తూరిభా పాఠశాల ప్రత్యేక అధికారి సునిత, ఉపాధ్యాయులు తిరుపతి, సత్యానారయణ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, అప్రో జహాన్, మంజు భార్గవి, రమేష్, మల్లేశం, అనురాధ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మెటుపల్లి వార్త

## సొంతగూటికి చేరిన సర్పంచ్ బాలమల్లు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లె గ్రామానికి చెందిన సర్పంచ్ నకీర్తి బాలమల్లు టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టెక్స్‌టైల్ పవర్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు సమక్షంలో తిరిగి తన సొంత పార్టీ అయిన బిఆర్ఎస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కుటుంబంలో ఉండి మంత్రి కేటిఆర్ సమక్షంలో పార్టీలో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, జడ్పిటిసి భర్త లింగారెడ్డి, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, మాజీ సర్పంచ్ అంజయ్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ఏమాత్రం తగ్గని స్వతంత్ర్య అభ్యర్థి యాదగిరి

ముస్తాబాద్, ప్రభాతవార్త :



సెస్ ఎన్నికల నేపథ్యంలో డైరెక్టర్‌గా స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో నిలిచిన జక్కుల యాదగిరి ప్రధాన పార్టీలకు ఏమాత్రం తీసిపోకుండా ధీటుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రజలకు సేవ చేశానని జిల్లా సాధనలో కీలక భూమిక పోషించానని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలనే తపనతో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలు ఉన్నానని నామినేషన్ వేసినప్పటి నన్ను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ఎవరికి తలొగ్గకుండా ప్రజలకు సేవ చేయాలనే తపనతో బీరువా గుర్తుతో ప్రజల ముందుకు వెళుతున్నానని ఓటరు మహాశయులు బీరువా గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని యాదగిరి ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## అనుమతులు లేకుండా చేపడుతున్న వేబ్రిడ్జీపై చర్యలు తీసుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా సర్వే నెంబర్ 617లో గల భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా వేబ్రిడ్జి నిర్వహస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డీఓ వీరబ్రహ్మచారితోపాటు తహవీల్దార్ ఆర్.పద్మావతి, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ గురువారం సర్పంచ్ సముద్రాల రమేష్ వినతి పత్రం అందజేశారు. అలాగే ఖమ్మంపల్లి గ్రామం నుంచి ఇసుక క్వారీల లారీల వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అవుతుందని, నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దుమ్ము, దూళితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. వేబ్రిడ్జి నిర్మాణం ఇసుక క్వారీల సమీపంలో చేపట్టాలని వినతి ద్వారా కోరారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన

### పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య

చిగురుమామిడి, ప్రభాతవార్త

భారత రాష్ట్ర సమితి పిలుపు ప్రకారం హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై కరీంనగర్‌లోని తెలంగాణ చౌరస్తా నుండి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం శుక్రవారం రోజున ఉంటుందని చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య గురువారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి ఎంపిపి, జడ్పీటీసీ, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పార్టీ మహిళా అధ్యక్షురాలు,



రైసన బంధు మండల కోఆర్డీనేటర్లు, టీఆర్ఎస్ పార్టీ అనుబంధాల సంఘాల నాయ కులు, అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, రైతులు అందరు హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని మామిడి అంజయ్య కోరు తున్నారు. వీరి వెంట పార్టీ నాయ కులు రాంబాబు, సిరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

జగిత్యాల,ప్రభాతవార్త :

శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వ ర్యంలో గర్ల్స్ హైస్కూ ల్‌లో విద్యార్థులకు ఉచిత ఉదయపు పోషకాహార పానీ యం రాగి జావ పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సం జయ్ కుమార్,మున్సి పల్ చైర్ పర్స న్ భోగ శ్రావణిప్రవీణ్.ఈ కార్యక్ర మంలో కౌన్సి లర్ చుక్క నవీన్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ రీజినల్ హెడ్ ఊటూరి శ్రీకాంత్, శ్రీనివాస్, రాజశేఖర్, ఉమాపతి, భూమేశ్వర్, ప్రిన్సి పల్ చంద్రకళ, పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సిరిసిల్ల, ప్రభాతవార్త :




స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ సిరిసిల్ల వారు నిర్వహించిన పోటీలలో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వేస్ట్ మెటీరియల్‌తో మోడల్ ప్రిపరేషన్‌లు జి.భావన 6వ తరగతి మొదటి బహుమతి, కె.బిందు ప్రియా 7వ తరగతి తృతీయ బహుమతి వేస్ట్ మేనేజ్మెంట్ డ్రాయింగ్ కాంపిటీషన్లో వై.వైష్ణవి తృతీయ బహుమతి తీసుకున్నారు. ఈ బహుమతులను స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి డి.రాధాకిషన్, మున్సిపల్ కమిషనర్ వి.సమ్మయ్య విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రాజు రెడ్డి అభినందించారు.

## బాధితురాలికి ఎల్ఓసి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గొర్ల లక్ష్మి అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల కోసం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఎల్ఓసి కింద 2లక్షల రూపాయలు మంజూరు అయ్యింది. ఈ మేరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ వ్యక్తిగత సహాయకుడు బాధితురాలిని నిమ్స్‌లో కలిసి ఎల్ఓసి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి, ఆమె కుటుంబ సభ్యులు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కెవిబివి స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం కెజిబివిలో పని చేస్తున్న టీచర్ ఎం.మౌనికను మానకింగా వేధింపులకు గురి చేస్తున్న పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కమలపై చర్యలు తీసుకోవాలని గురువారం అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు మాదిగ జన చైతన్య సమితి జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ ఫిర్యాదు చేశారు. దళిత జాతికి చెందిన బిడ్డ కావడంతోనే టీచర్ మౌనికపై స్పెషల్ ఆఫీసర్ కమల వేధింపులకు పాల్పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే వేధింపులకు పాల్పడుతున్న స్పెషల్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో కోరారు.

## పత్తి చేనుకు నిప్పు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త.



ఉద్దేశ్యపూర్వకంగా పత్తి చేనుకు నిప్పు పెట్టాడని వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం పంచాయతీ పరిధి కాజిపల్లి గ్రామానికి చెందిన అబ్బు రాజిరెడ్డికి చెందిన రెండు ఎకరాల పత్తి చేనుకు అదే గ్రామానికి చెందిన అబ్బు శంకర్ రెడ్డి నిప్పు పెట్టాడని తెలిపారు. రాజిరెడ్డి పక్కనే శంకర్ రెడ్డికి భూమి ఉందని, ఈ క్రమంలో వ్యక్తిగత కక్ష్యలతో తన పత్తి చేనుకు నిప్పుపెట్టడం జరిగిందని, గతంలో కూడా చేతికొచ్చిన పంటకు శంకర్ రెడ్డి నిప్పు పెట్టాడని పోలీసులకు రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రెండు లక్షల రూపాయల నష్టం జరిగినట్లు రాజిరెడ్డి గగ్గోలు పెడుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ బేతి రాములు చెప్పారు.

## కెజిబివిలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ పాఠశాలలో గురువారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి సంబంధించిన పలు పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థినీలకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కమల బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యక్షురాలు సంజీవ రాణితోపాటు ఏలువాక రాధిక, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలున్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సాధికారత కేంద్రాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో రామగుండం ఎమ్మెల్యే చందర్ కుట్టు మిషన్ శిక్షణ కోసం విజయమ్మ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని 23వ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి కుమ్మరి శారద అన్నారు. ఈ మేరకు 23వ డివిజన్ మోమిన్ నగర్‌లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని 3వ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భానుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈశిక్షణాకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, మేకల సరోజన, ఆర్పి సుజాత, మసీద్ ఇమామ్ అబ్దుల్ కరీం, డివిజన్ యూత్ నాయకులు సోమిడి రాము, గాంధీ, వేణు, నరేష్, శ్రావణ్, శేఖర్ తదితరులున్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా కృషి చేయాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణం ప్లాస్టిక్ రహిత పట్టణంగా ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. గురువారం మున్సిపల్ అధ్వర్యంలో సినారె కళామందిరంలో జీరో వెస్ట్ ఈ వెంట్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాలతో తయారు చేసినటువంటి వివిధ కళాకృతులు ఎంతో అందగా తయారు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 31 వరకు స్వచ్ఛ టెక్నాలజి ఛాలెంజ్ విద్యార్థులందరు పాల్గొని అవార్డు గెలుపొందలని అన్నారు. ఐడియాస్‌ని భారత ప్రభుత్వనికి పంపిచి దాంట్లో ఉత్తమమైన వారిని గుర్తించి డిల్లిలో అవార్డు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. మీఇంట్లో ప్లాస్టిక్ ఇతర వస్తువులను వాడకుండా శుభకార్యలను జరుపుకోవాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 భాగంగా డ్రాయింగ్, వ్యాస రచన పోటిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్ధులకు సర్టిపికెట్స్ అందించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో రాధకిషన్, శ్రీకృష్ణవేణి టా లెంట్ పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, నాగుల శ్రీనివాస్, అశోక్, మౌనిక, టౌనింగ్ ప్లానింగ్ అధికారి అన్సారి, డిఈ ప్రసాద్, వెంకటేష్, సోమ రఘు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**




గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని, జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నగరంలోని పారమిత విద్యా సంస్థల్లో, గురువారం నిర్వహించినట్లు చైర్మన్ ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ వివిధ రకాల గణిత సమస్యలు పరిష్కరించడానికి, విద్యార్థులు నిరంతరం సాధన చేయాలని సూచించారు. ప్రతి విషయంపై అవగాహన తెచ్చుకొని, భవిష్యత్‌లో గొప్ప గణిత ఆవిష్కరణలు చేయాలని తెలిపారు. ఉపాధ్యయులకు, విద్యార్థులకు గణిత దినోత్సవ శుభకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్స్ రష్మిత, ప్రసూన, అనూకర్ రావు, ప్రసాద్, వినోద్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని ఆకాష్ పబ్లిక్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గణిత శాస్త్ర పితమహుడు రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభపాటవ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఒడ్నాల స్వప్న, పొన్నాల మహేందర్, ఎలిగేటి సంజీవ్, ఒడ్నాల నవీన్‌కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్లూరి గంగరాజును పరామర్శించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణ కేంద్రంలో స్థానిక ఆరవ వార్డు కౌన్సిలర్, కరీంనగర్ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు తండ్రి వడ్లూరి మల్లయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతు హస్పిటల్‌లో మృతిచెందగా వడ్లూరి గంగారాజు కుటుంబ సభ్యులను గురువారం వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లూరి వెంకటస్వామి, గడ్డం రమేష్, గడ్డం హరికృష్ణ, వడ్లూరి అంజయ్య, మాచర్ల హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో శ్రీకృష్ణవేణి టాలెంట్ విద్యర్థుల ప్రతిభ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా మున్సిపల్ అధ్వరనయంలో నిర్వహించిన పోటిలో శ్రీకృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులు అవార్డులను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డిఈవో రాధాకిషన్ అందజేశారు. వేస్ట్ మోటిరియల్‌తో మోడల్ ప్రిపరేషన్లు జి భావన మొదటి బహుమతి బిందు ప్రియకు తృతియ బహుమతి అందుకున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ డ్రాయింగ్ లో వైష్ణవి తృతియ బహుమతి పోందారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి అభినందించారు.

## బ్లూబెల్స్‌లో రామానుజన్ జయంతి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను, కరీంనగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు, ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగ సునీత మాట్లాడుతూ గణిత శాస్త్ర అభివృద్ధికి రామానుజన్ విశేష కృషి చేశారని అన్నారు. విద్యార్థులు నిరంతరం సాధన చేస్తే, గణితంలో మంచి పట్టు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కాలేజీలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**



అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని, గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కీర్తిని, ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన గొప్ప శాస్త్రవేత్త రామానుజన్ అని కొనియాడారు. గణిత శాస్త్రంలో పట్టు లేకపోతే వైజ్ఞానికి రంగంలో రాణించాలేరని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో భాగంగా గణిత శాస్త్ర గుర్తులతో ఉన్న బెలున్స్‌ను గాలిలోకి వదిలినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులోని సృజనాత్మకతను పెంపోందించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



విద్యార్థుల సృజనాత్మకతను పెంపోందేలా భోదనలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. గురువారం పట్టణంలోని రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ పెయిర్ కార్యక్రమాం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంవిఐ కిషోర్ చంద్ర, డిఈవో రాధకిషన్ హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులకు భోదనతో పాటు ప్రయోగాలు చేసే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్ నాగుల శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హోలిషాలోమ్ చర్చిలో క్రిస్‌మస్ వేడుకలు

**చొప్పదండి ప్రబాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని హోలిషాలోమ్ చర్చిలో ముందస్తు క్రిస్‌మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ డా. గుండేటి శాంతికుమార్ మాట్లాడుతూ యేసుప్రభు ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇచ్చి శాంతిదూతగా నిలిచారని అన్నారు. ప్రతి ఒక్కరూ నితి నిజాయితిలతో మనుగడ కొనసాగించాలని అన్నారు. దేవుడు మానవుడైన సందర్భంలో మానవత్వ గొప్పతనాన్ని చాటారని తెలిపారు. ఈ సందర్భంగా చర్చిలో భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. వారందర్ని ఉద్దేశించి ప్రసంగించారు.

## ప్రపంచంలో భారతరాజ్యాంగం గొప్పది

**- ప్రజా సంఘాల రాష్ట్ర చైర్మెన్ గజ్జెల కాంతం**

**చొప్పదండి ప్రభాతవార్త:**



డా. బి. ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని ప్రజా సంఘాల రాష్ట్ర చైర్మెన్ గజ్జెల కాంతం అన్నారు. ఈ మేరకు మండల పరిదిలోని గుమ్లాపూర్ గ్రామంలో బారత రాజ్యాంగ రక్షణపై నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆయన పాల్గోని మాట్లాడారు. రాజ్యాంగాన్ని మారిస్తే సహించేది లేదని హెచ్చరించారు. భారత రాజ్యాంగంపై ప్రతి భారతదేశ పౌరుడు అవగాహాన కలిగి ఉండాలని అందుకే ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం మాజీ సర్పంచ్ తోడేటి డెవిడ్, పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు దళిత సంఘాల నాయకులు, యువకులు పాల్గోన్నారు

# శిథిలావస్థల్లో మరుగుదొడ్లు

- అవస్థలు పడుతున్న విద్యార్థులు
- ప్రహరీ గోడ కూలడంతో పాఠశాలలోకి విషపురుగులు,జంతువులు
- మరమ్మతులు చేపట్టాలని విద్యార్థుల వేడుకోలు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటనలు చేసే ప్రజా ప్రతినిధులు విద్యార్థులు సమస్యల్లో పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందులో భాగంగా కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు శిథిలావస్థకే చేరుకున్నాయి. నిత్యం మూత్రశాలలకు, మరుగుదొడ్లకు వెళ్లాలంటే విద్యార్థులు భయాందోళనకు గురిఅవుతున్నారు. ఎందుకంటే వాటికి శిథిలమైనా వాటి నుంచి విషపురుగులు, పాములు వస్తున్నాయని, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా పాఠశాల ప్రహరీ గోడ కూలినప్పటికీ దానికి మరమ్మతు చేపట్టడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో విషపురుగులు, జంతువులు పాఠశాలలోకి వస్తున్నాయని,దీంతో విద్యార్థులకు భయానికి లోనవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, శిథిలావస్థకు చేరుకున్న మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి, కూలిన ప్రహరీ గోడను నిర్మించాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోరుతున్నారు.



## కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల సవతి ప్రేమ

- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రైతులు,పేద ప్రజల పాలిట శాపంగా మారాయి
- వ్యవసాయ కల్లాలకు ఉపాధి హామీ నిధులు ఇవ్వమనడం సరికాదు
- వెంటనే ఆ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి
- కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక వైఖరికి నిరసనగా చేపట్టే
- ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతులపై సవతి ప్రేమ వారు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతులు,సామాన్య ప్రజలు,పోరాడాలని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కల్లాల నిర్మాణం పూర్వయాక్,వ్యవసాయ కల్లాలకు ఉపాధి హామీ నిధులు ఇవ్వమనడం సరికాదని,వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు నష్టం చేసేలా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కల్లాలు వ్యవసాయంలో భాగం కాదని,వక్రభాష్యాలు చెప్పి రైతన్నలను,వ్యవసాయ కూలీల పొట్ట కొడుతుంది.తెలంగాణ రాష్ట్ర రైతన్నల కోసం కేసీఆర్,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్రం అవలంభిస్తున్న రైతు,వ్యవసాయ కూలీల వ్యతిరేఖ విధానాలకు నిరసనగా రేపు చేపట్టే ధర్నా కార్యక్రమాల్లో రైతులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి.బీజేపి కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులను కొమ్ము కాస్తూ, రైతాంగానికి, సామాన్య ప్రజానికి తీవ్ర నష్టం చేసే నిర్ణయాలను తీసుకుంటుందని మండిపడ్డారు. పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తూ వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద నిర్మించిన కల్లాలకు నిధులు ఇవ్వకుండా మోకాలడ్డుతుందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. తప్పుబట్టారు. రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కల్లాలు వ్యవసాయంలో భాగం కాదని, వక్రభాష్యాలు చెప్పి రైతన్నలను,వ్యవసాయ కూలీల పొట్ట కొడుతుంది. రైతన్నలు ఆర్థికంగా బలోపేతం కావాలని సిఎం కెసిఆర్ ఎన్నో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశంలోనే అతిపెద్దదైన వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు.దేశానికి అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకునేలా కేంద్రానికి ఒక విధానమే లేదని విమర్శించారు.



## రెవెన్యూ సమస్యలు
# వెంటనే పరిష్కరించాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ధరఖాస్తు చేసుకున్న బాధితుల రెవెన్యూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు. గురువారం నూతన ఐడిఓసి కలెక్టర్ కార్యాలయం నుండి రెవెన్యూకు సంబంధించిన షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి,ధరణి సమస్యలపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి.రవి,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి మాట్లాడుతూ జిల్లాలో కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ కొరకై గతంలో ధరఖాస్తు చేసుకొని చిన్న చిన్న తప్పులతో వారికి చెక్కులు మంజూరు కావడంలేదని ఆ సమస్యలు ఏమిటని గ్రహించి, పరిష్కరించి, చెక్కులు త్వరగా వారికి అందజేయాలని పేర్కొన్నారు.ధరణిలో ప్రభుత్వ వరంగా ఏమైనా సమస్యలుంటే ధరఖాస్తుదారులకు అట్టి సమస్యలు వివరించాలని పూర్తి సమాచారం వచ్చాకనే ధరఖాస్తుదారులకు తెలుపాలని చిన్న చిన్న తప్పులు దొర్లితే వాటిని పరిష్కరించేలా ప్రయత్రించాలని పేర్కొన్నారు. ధరఖాస్తుదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పించు కోవద్దని వారు ఇచ్చిన ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారం అవుతుందా కాదా తెలుసుకొని ధరఖాస్తుదారునికి పూర్తి సమాచారం అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్య

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే బలహీనవర్గాలు విద్యలో వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 15 డిగ్రీ కళాశాలలో మొదటి మహిళ కళాశాల వనపర్తిలో,రెండవది కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కళాశాల కోసం 43 ఎకరాల 16 గుంటలు కేటాయించడంతోపాటు,1 కోటి రూపాయలు డిఎంఎఫ్టీ నుండి నిధులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో 60 శాతం ఉన్న బీసీలకు విద్యను దూరం చేశారని ఆరోపించారు.చదువు అందుబాటులో లేక అనేకమంది కూలీలయ్యారని అన్నారు.ప్రస్తుతం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలు,ఏర్పాటు చేస్తున్న గురుకులాల్లో అన్ని వర్గాల పేద విద్యార్థులు నయపైసా లేకుండా ఉన్నతవిద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాకముందు 19 బీసీ గురుకులాలు ఉంటే, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ 310 బీసీ గురుకులాలను ఏర్పాటు చేశారని అన్నారు. భవిష్యత్ ఉపాధి, ఉద్యోగావకాశాలను దృష్టిలో పెట్టుకొని కొత్త కోర్సులను, మహిళా డిగ్రీ వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, ఎంజెపి సెక్రటరీ మల్లయ్య బట్టు, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్, అగ్రికల్చరల్ యూనివర్సిటీ రిజిస్టర్ సుధీర్ కుమార్, బీసీ సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విరుపాక్షి,డిఈ నాగేశ్వర చారి, ఆర్డిఓ ఆనంద్ కుమార్,కరీంనగర్ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ జక్కం నర్సయ్య, ఎంపీటీసీ సభ్యులు దేవనపల్లి పుష్ప, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాజన్నను దర్శించుకున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి అల్లోల విజయలక్ష్మి




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజారాజేశ్వరస్వామివారిని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి అల్లోల విజయలక్ష్మి గురువారం దర్శించుకున్నారు. రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం ఇచ్చిన అనంతరం ఆలయ ఈవో కృష్ణప్రసాద్ లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరివెంట ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఎడ్ల శివ ఉన్నారు.

## పాస్టర్లను అభినందించిన మంత్రి కొప్పుల



**పెగడపల్లి - ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్నా ధర్మపురి నియోజకవర్గ పాస్టర్లను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హైదరాబాదులో అభినందించారు. ధర్మపురి నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ అధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన సుమారు వంద మంది పాస్టర్లు వేడుకలకు హాజరయ్యారు. నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాస్టర్లు హాజరు కావటం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## మైనార్టీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**పెగడపల్లి - ప్రభాతవార్త :** మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాల కోసం మైనార్టీల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడివో పుల్లయ్య తెలిపారు. రూ.లక్ష యూనిట్లు రెండు, రూ.రెండు లక్షల యూనిట్ ఒకటి, 80 శాతం సబ్సిడీతో యూనిట్లు మండలానికి మంజూరైనాయి. జనవరి 5 లోపు మీ సేవలో ధరఖాస్తు చేసి ఆన్‌లైన్ పత్రాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలి

- పెండింగ్‌లో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలి
- ప్రస్తుతం మంజూరు చేసిన నిధులు సంబంధిత శాఖలలో ఖర్చు పెట్టాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి కార్యక్రమాలు,పెండింగ్లో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు మంజూరైన నిధులు వెంటనే ఖర్చుచేసి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.సాంఘీక సంక్షేమ,మైనార్టీస్ సంక్షేమ శాఖ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంబంధిత అధికారులతో గురువారం నాడు తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు.ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సంబంధించిన కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న షాదీ ఖానాలు పూర్తికి చేపట్టాలన్నారు.ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని,ఇందుకు శాఖపరంగా అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు ఏకే ఖాన్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి మహమ్మద్ నదీమ్,డైరెక్టర్ షన్వాజ్ ఖాసీం,సాంఘీక సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి ఉమాదేవి, విజయకుమార్ పాల్గొన్నారు.

# వ్యాయామశాలలో పనిచేయని పరికరాలు



**రామగిరి, డిసెంబర్22, ప్రభాతవార్త:** సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని ఉన్న జిమ్, వ్యాయామశాలలోని కొన్ని పరికరాలు పని చేయడం లేదు. దీంతో నిత్యం జిమ్‌కు వచ్చే కార్మికులు, కార్మికుల పిల్లలు ఇబ్బదులు పడుతున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాల పరిధిలోని కార్మికుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా యజమాన్యం ఏర్పాటు చేసింది. అయితే ఇందులో ఏర్పాటు చేసిన వివిధ పరికరాల్లో కొన్ని పరికరాలు గత కొన్ని నెలలుగా పని చేయడంలేదు. దీంతో నిత్యం జిమ్‌కు వచ్చే కార్మికులు, కార్మికుల పిల్లలు వారికి కావాల్సిన పరికరాలు లేవని వెనుదిరిగి వెళ్తున్నారు. అయితే అధికారులు ప్రత్యేక శ్రద్ధతో కార్మికుల, వారి కుటుంబల సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేశారు. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన వ్యాయామశాలలో కేవలం కొన్ని వస్తువులు పనిచేయడంలేదనే సమాచారం సంబంధిత అధికారులకు తెలిసి జరుగుతుందా, వారికి తెలిస్తే జిమ్ ఏర్పాటులో కృషి చేసిన అధికారులు కేవలం కొన్ని పరికరాల నిర్వహణపై పట్టించుకోకుండా ఉంటున్నరా, అనే సదేహం వ్యక్తమైతుంది. జిమ్‌లో పని చేయని పరికరాలపై సింగరేణి యజామాన్యం ప్రత్యేక దృష్టిపెట్టి పూర్తిస్థాయిలో పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# జ్యోతిలో ఘనంగా గణిత్ మేళా-2కె22

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో నేడు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను గణిత్ మేళా-2కె22 పేరిట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, స్థానిక కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు దాదాపు 360 పై చిలుకు గణిత ప్రదర్శనలు చేశారు. విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించిన పిదప శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ విద్యార్థులతో ముచ్చటిస్తూ చిన్నతనంలో ఆయన కూడా గణితంలో ఫెయిల్ అయ్యాయని అదే విధంగా పట్టు వదలకుండా కష్టపడి చదివి డాక్టర్ అయ్యి ఇప్పుడు ఈ విధంగా మీ ముందు ఉండటానికి శ్రీ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర కూడా ఆదర్శ ప్రాయమని అన్నారు. విద్యార్థులు కూడా ఓటమిలో నిరాశ చెందకుండా కష్టపడి చదివి ఓటమిని కూడా తమ గెలుపు బాటగా మార్చుకోవాలని సూచించారు. ఈ నెల 4వ తేదినా జ్యోతి స్టార్ట్-2కె22 పేరునా నిర్వహించిన మాథ్స్ ఒలిండియాడ్ విజేతలను నగదు బహుమతి, ప్రశంస పత్రం, జ్యాట్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు విద్యార్థులు ప్రదర్శలను పరిశీలించి



ఇంత గొప్ప ఎత్తున ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందకరం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, సుమన్‌రావు, అజితరావు, రజితరావు, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఒలంపియాడ్‌లో వీణాధరి విద్యార్థుల ప్రతిభ




**చొప్పదండి ప్రభాతవార్త:** శ్రీనివాసరామానుజన్ ఫౌండేషన్ హైద్రాబాదు వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో వీణాధరి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. గణిత మేదావిశ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణితం, సైన్స్ టాలెంట్ టెస్టులను నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్‌టాలెంట్ టెస్టులో ఆరవ తరగతి విద్యార్థి కొక్కుల శ్రీహర్షిత్ రెండవ ర్యాంకు, పదవ తరగతి విద్యార్థిని ఎన్నం మణిదీప నాల్గవ స్థానాన్ని, ఏడవ తరగతి విద్యార్థి మొగిలి మణితేజ జిల్లా రెండవ స్థానాన్ని సాధజంచారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో నిట్‌డైరెక్టర్ రమణారావు, ఇన్‌కమ్ టాక్స్ కమీషనర్ లావుడియా జీవన్‌లాల్ గురుకుల సిఒఇ కో ఆర్డినేటర్ కిషోర్ జబర్దస్త్ హాస్యనటులు అప్పారావు, నరేష్, చేతులమీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదలతో ప్రణాళికబద్దంగా చదివి మంచిపేరు తీసుకుని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొక్కుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆంజనేయులు, పరశురాం, మల్లేశం, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి

### - అమాట్ విజేతలకు సన్మానం

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్‌లో ఘనంగ నిర్వహించినట్లు విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అల్ఫోర్స్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన రామానుజన్ జయంతి, అమాట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి కొత్తపల్లి మున్సిపాల్ చైర్మన్ రుద్రరాజు, కరీంనగర్ మున్సిపాల్ కమిషనర్ సేవా ఇస్లావత్ హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సేవా ఇస్లావత్, రుద్రరాజులు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగల్లో రాణించాలని అన్నారు. గణిత శాస్త్ర అభివృద్ధి కోసం రామానుజన్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ అంశాలను పరిష్కరించే ఎన్నో మార్గాలను రామానుజన్ కనుగొన్నరని స్పష్టం చేశారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ గణిత శాస్త్రనికి ఎనలేని కృషిని రామానుజన్ చేశారని తెలిపారు. అందుకోసమే రామానుజన్ జన్మదినం రోజున గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. అమాట్ 2022లో అత్యుత్తమ ర్యాంకర్లకు ప్రశంసా పత్రాలను, నగదును, బహుమతులను




ప్రధానం చేసినట్లు వెల్లడించారు. పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో మొదటి మూడు స్థానల్లో నిలిచిన విద్యార్థులకు 5వేలు, 3వేలు, 2వేలు నగదును అందించినట్లు పేర్కొన్నారు. టాప్ 10లో నిలిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొడుకుపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుమారుడు అధికార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తరహాలో చెక్కులు పంపిణీ చేస్తున్నాడని ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ వైఎస్ఆర్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్‌కు ఇచ్చిన వినతపత్రంలో కోరారు. గురువారం కోరుట్ల నియోజకవర్గ పరిధిలో కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ చెక్కులను, ఎమ్మెల్యే కొడుకు సంజయ్‌రావు ప్రజలకు పంపిణీ చేసి రాజ్యాంగ విరుద్ధ వ్యవహారాలకు శ్రీకారం చుట్టడాన్ని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొందిన ప్రజాప్రతినిధులను అవమానించినట్లని చట్ట విరుద్ధముగా ప్రభుత్వ చెక్కులను ప్రైవేటు వ్యక్తి ఎలా పంపిణీ చేస్తాడని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. ఆయన వైఎస్సార్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట నాయకులు కాముని గంగాధర్ ఉన్నారు.

# దోపిడీ స్కాంల ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- బహుజన రాజ్యంలో ధరణిపోర్టల్ రద్దు - రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో బిజెపి, బిఆర్ఎస్
- లిక్కర్ స్కాంపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- పోలీస్ నియామకాల్లో లాంగ్‌జంప్ 3.8 మీటర్లకు తగ్గించాలి
- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**ఓదెల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో పాలిస్తున్న దోపిడి స్కాంల ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీస్ నియామకాల్లో లాంగ్‌జంప్ 3.8 మీటర్లకు తగ్గించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా 150వ రోజు యాత్ర పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండిరాష్ట్రంలో దోపిడి పెరిగిందన్నారు. ధరణీ పోర్టల్ తీసుకువచ్చి సమస్యలు సృష్టించారని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని స్లాట్ బుక్ చేసుకుంటే వేలకు వేలు ఫీజు కట్టాల్సి వస్తుందని, స్లాట్ క్యాన్సల్ చేసుకుంటే మన ఫీజు వాపస్ ఇవ్వడం లేదని, ప్రభుత్వం ఈ విధంగా ప్రజలను పీల్చి పిప్పి చేస్తుందని, ఆదాయం పెంచుకుంటుందని ధ్వజమెత్తారు. బహుజన రాజ్యంలో ధరణి పోర్టల్ తొలగిస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లిలోని ఓదెల మండలం లంబాడితండాలో వంద ఎకరాల భూమి ధరణిలో చూపించడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కవిత లిక్కర్ స్కాంపై పూర్తి వివరాలు బయటపెట్టాలని, శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఆప్, బిఆర్ఎస్ కలిసి లిక్కర్ మాఫియా నడుపుతున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తొలగించి, పేదల హక్కులను కాలరాయాలని చూస్తుందని పేర్కొన్నారు. మైనార్టీల ఓటు హక్కు తీసేసే కుట్ర జరుగుతుందని తెలిపారు. సిఎం కేసీఆర్ కూడా రాజ్యాంగాన్ని మర్చాలని, అలా తీసిస్తే మనకు హక్కులుండవని, అందుకే బహుజన్ సమాజ్ పార్టీ ఒక్కటే రాజ్యాంగాన్ని కాపాడడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలకు ఉందని చెబుతుంటే తెలంగాణ ప్రభుత్వం బిసి, ఎస్‌సి, మైనార్టీల రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ఓదెల మండలంలో ఇసుక మాఫియా పెరిగిందని, దానివల్ల రోడ్లు అన్ని పాడైపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎస్ఆర్ఎస్‌పి కాలువ నీళ్ళు ప్రతి గ్రామానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసరా పింఛన్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, మిషన్ భగీరథ నల్లాల గుండా కలుషిత నీరు వస్తుందని మండిపడ్డారు. యాత్రలో భాగంగా కొత్తపల్లి గ్రామ శివారులోని హామాలీలు, నాట్లు వేసే మహిళలను కలిసి బహుజన రాజ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హనుమయ్య, నియోజకవర్గ ఇంచార్జీ దాసరి, ఉష, జిల్లా అధ్యక్షులు దుర్గయ్య, జిల్లా మహిళా కన్వీనర్ స్వప్న గౌడ్, నియోజకవర్గ నాయకులు శారద తదితరులు పాల్గొన్నారు.



## గడ్డం వెంకట్‌స్వామి 8వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మంచిర్యాల జిల్లా బిజేపి నేతలు

మంచిర్యాల, ప్రభాతవార్త :



మంచిర్యాల జిల్లా కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు గడ్డం వెంకట్‌స్వామి ఎనిమిదవ వర్ధంతి సందర్బంగా మంచిర్యాల పట్టణ నడిబొడ్డులో భారతీయ జనతా పార్టీ నాయకుల సమక్షంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్బంగా బిజేపి సీనియర్ నాయకులు గోనె శ్యాంసుందర్ రావు గారు మాట్లాడుతూ... వెంకటస్వామి కార్మికుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం శ్రమించారని కొనియాడారు. తులా మధుసూదన్ రావు మాట్లాడుతూ... సింగరేణి బిఐఎఫ్ఆర్ లోకి పోతుందని భావించి కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి దాదాపు 1100 కోట్ల రూపాయలు అప్పు మారిటోరియం కింద ఇప్పించి సంస్థ కోసం కృషి చేసినారు. నిరుపేదలకు నివాసస్థలాలు వెంకటస్వామి ఇప్పించారని, కాంగ్రెస్ పార్టీని ఓడించడంలో తనవంతు పాత్ర పోషించాడని, విద్య ద్వారానే దళితుల బ్రతుకులు బాగుపడతాయని అంబేద్కర్ గారిని కలిసి తెలుసుకున్నానని తెలిపేవారన్నారు. కొయ్యల హేమాజీ మాట్లాడుతూ... వెంకటస్వామి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్పించాలని, తనను ఆదర్శంగా తీసుకుని పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని అన్నారు. ఈ వర్ధంతి నివాళులు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్యాసుందర్‌రావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తులా మధుసూదన్‌రావు, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కొయ్యల హేమాజీ, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కర్ణ శ్రీదర్, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి బోయిని హరికృష్ణ, మాజీ జిల్లా ఓబీసీ అద్యక్షులు లింగన్నపేట విజయకుమార్, పార్లమెంట్ కో-కన్వీనర్ పానుగంటి మధు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు సోమ ప్రదీప్ చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతలో మార్పుతోనే మూఢ నమ్మకాల నిర్మూలన

కోరుట్ల, ప్రభాతవార్త



యువతతో వచ్చే మార్పుతోనే సమాజంలో పాతుకుపోయిని మూఢ నమ్మకాల నిర్మూలన సాధ్యమవుతుందని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఇంచార్జీ ప్రిన్సిపాల్ సమీరా కౌసర్ అధ్యక్షతన శాస్త్రవేత్తల త్యాగాలు-మూఢ నమ్మకాలు అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ మహిళల వెనుకబాటుతనానికి మూఢ నమ్మకాలే ముఖ్య కారణమని, ఆర్థికంగా, సామాజికంగా దోపిడి చేస్తున్నారన్నారు. దొంగ స్వాములు, బాబాలు, భూతవైద్యులు మూఢ నమ్మకా పేరుతో మోసాలను ఇంద్రజాల ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార ్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

రాష్ట్రంలో 2200కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో కేసీఆర్ ది'ష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించి, స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తానన్నటువంటి కేసీఆర్ నేటికి కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని, కళాశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయితేజ, మహదేవ్, ఆధిత్య, ప్రణయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో కొలువైన మహనేత కాకా

గోదావరిఖని, ప్రభాతవార్త.



పేదల గుండెల్లో కొలువైన మహనేత మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) అని బిజెపి నాయకులు అన్నారు. పెద్దపల్లి జిల్లా బిజెపి పార్లమెంట్ కన్వీనర్ పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో గురువారం కాకా వర్ధంతి సందర్భంగా జిఎం కార్యాలయం సమీపంలోని కాకా విగ్రహానికి బిజెపి నాయకులు కౌశిక హరి, సొమారపు లావణ్య అరుణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాకా చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొనియాడారు. కాకా ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అయ్యప్ప గు రుస్వామి హనుమంత రావుతోపాటు కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, బిజెపి నాయకులు అమరేందర్ రావు, విజయ్, మల్లికార్జున్, రామన్న, కోటేశ్వర్ రావు, మల్లేష్, వెంకటేష్, సునీల్, శశి, మధు తదితరులున్నారు.

## రాజన్న హుండీ ఆదాయం 1 కోటి 38 లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా 1 కోటి 38 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో డి.కృష్ణప్రసాద్ తెలిపారు. గత 23 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల నిఘా మధ్య లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 1 కోటి 38 లక్షల 34 వేల 85 రూపాయలు, బంగారం 340 గ్రాముల 900 మిల్లీ గ్రాములు, వెండి 13 కిలోల 250 గ్రాములు ఆదాయంగా సమకూరింది. ఈ కార్యక్రమంలో ఈవో కృష్ణప్రసాద్, ఏఈవో హరికిషన్, జయకుమారి, నవీన్, బి.శ్రీనివాస్, పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



కథలాపూర్ మండలంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఎల్ఓసీలను గురువారం అందజేశారు. మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన సంక రాజేందర్ రూ. 2లక్షల 50వేల ఎల్ఓసీ చెక్కు, మండలంలోని భూషణ్‌రావుపేట్‌కు చెందిన బండ లక్ష్మీ రూ. 1లక్ష 50వేల, పెగ్గెర్ల గ్రామానికి చెందిన కొడిగంటి రమేష్ రూ. 60వేల ఎల్ఓసీ, ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులను లోక బాపురెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంఓ ఎంపీటీసీ కొండ ఆంజనేయలు, సర్పంచ్ జవిడి ప్రతాప్‌రెడ్డి, నాయకులు తిట్ల శంకర్, చెల్లపల్లి అంజయ్య, రామకృష్ణ, కుంట నరేష్, శ్రీనివాస్, జనార్ధన్, శ్రీనివాస్, శ్రీపాల్, చిన్నభూమారెడ్డి, దేవేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీలో ప్రమాదం, కార్మికునికి గాయాలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని కన్నాల క్వారీలో గురువారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకున్నాడు. రోజూవారీలాగే డ్రిల్లింగ్ నిర్వహణ పనులకు వచ్చిన ధర్మారం క్రాస్ రోడ్డుకు చెందిన పల్లపు హరీష్ డ్రిల్లింగ్ చేస్తుండగా అదుపు తప్పి గుట్టపై నుంచి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. తలకు బలమైన గాయాలు అయ్యాయి. అలాగే కాలు ఫ్యాక్చర్ అయినట్లు తెలిసింది. పై నుంచి హరీష్ పడటంతో అతన్ని చికిత్స నిమిత్తం అక్కడున్న క్వారీ యాజమానులు మోటార్ సైకిల్‌పైన హుటాహుటిన పెద్దపల్లికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం హరీష్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని బాధితులు గానీ, క్వారీ యాజమానులు గానీ పోలీసుల దృష్టికి తీసుకు రాలేదు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. సరైన భద్రత లేకపోవడం వలన ఈ ప్రమాదాలు తరుచూ తలెత్తుతున్నాయి.

## శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

జగిత్యాల,ప్రభాతవార్త :

శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత ఉదయపు పోషకాహార పానీయం రాగి జావ పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ రీజినల్ హెడ్ ఊటురి శ్రీకాంత్,సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్,రాజశేఖర్,ఉమాపతి,భూమేశ్వర్,ప్రిన్సిపల్ చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త



శ్రీఅయ్యప్ప స్వామి మండల దీక్షలో భాగంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, గురుస్వామి ముకె ౘర చంద్రశేఖర్ నివాసంలో శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ వైదిక నిర్వాహణలో అయ్యప్పస్వామికి ప్రత్యేక అర్చనలు, అబిషేకు, పూజ కార్యక్రమాలు చేపట్టి, పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప దీక్షాపరుల సంకీర్నలు, భజనల నడుమ పడిపూజ మనోహరంగా సాగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిదురాల నారాయణ, అంబటి శ్రీనవాస్, గెల్లె శ్రీనివాస్, గడ్డం మధు, తులసి కృష్ణ, సత్యరావు, కుమారస్వామి, రాచకొండ నరేష్, పెండెం గణేష్, మాడవేని నరేష్, రాజు, జాల వినోద్, గెల్లె గంగాధర్, శ్రీపతి రమేష్, వరప్రసాద్, రాహుల్, అజయ్, సామల్ల శ్రీనివాస్, వినోద్, సుమన్, విజయ్, రఘువరన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాకా వర్ధంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల సూచనల మేరకు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజంలు మాట్లాడుతూ పేద ప్రజల కోసం అనుక్షణం పాటుపడిన నేత కాక అన్నారు. ఈ కార ్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి తుపాకుల భాజన్న, కార్యదర్శి వెంకట్, సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, తోడేటి శంకర్, గుద్దేటి శ్రీధర , చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :

డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతంలో గల స్థలం తమకు చెందిందని ఆర్‌టీసీ అధికారులు నేషనల్ హైవే అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్‌హెచ్ గురువారం స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలం కావడంతో ఎన్‌హెచ్ అధికారులు ఆ స్థలాన్ని జీపీకి విడిచి పెట్టడంతో ఆ స్థలంలో సుందరీకరణ పనులు చేపట్టారు.

–ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సమస్యలు..:

రోడ్డువిస్తరణలో భాగంగా బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగింది. అదేక్రమంలో ఎన్‌హెచ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గద్దెను నిర్మించడం జరిగిందని స్థానిక సర్పంచ్ సురేష్‌కుమార్ తెలిపారు. వివిధ సంఘాల అభ్యర్థన మేరకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇందిరా నగర్ సర్వీసు రోడ్డు, గాంధీ చౌరస్తావద్ద డ్రైనేజీ కాలువ నిర్మించకుండా ఎన్‌హెచ్ అధికారులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. అంబేద్కర్ వద్ద సుందరీకరణ చేయడానికి ఆర్‌టీసీ అధికారులకు వినతిపత్రం అందచేయడం జరిఇందన్నారు.

–ఇద్దరి మధ్య సమన్వయం ఉండాలి..:

బస్టాండ్‌వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దగల భూమికి హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఎన్‌హెచ్, ఆర్‌టీసీ, జీపీ అధికారులను పిలిపించిసమ్య పరిష్కారం కోసం మాట్లాడడం జరిగిందన్నారు. కానీ ఎన్‌హెచ్ అధికారులు లికితపూర్వకంగా ఉన్నటువంటి పత్రాలను చూపించలేదని తహసీల్దార్ తెలిపారు. ముగ్గురు కలిసి మాట్లాడుకుని సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. కార్యనరకమంలో ఎన్‌హెచ్‌పీడీ ఉట్కూరి రంగారావు, రిటైర్డు తహసీల్దార్ వీరాచారి, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రంరాజు, కోఆప్షన్ సభ్యులు బెల్లంకొండ కృష్ణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, నాయకులు చింత శ్రీనివాస్, గాదెరాజు, కనకం గణేష్, గుండెమల్లేశ్, గుర్రం శంకర్, ఈవోసత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



జఫర్‌గడ్, డిసెంబరు22 ప్రభాతవార్త :

మండలంలోని కూనూరు మోడల్‌స్కూల్ మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో గణితమేళా, గణిత క్విజ్‌తోపాటు పాఠశాల విద్యార్థులకు గణిత అష్టావధానాన్ని ఏర్పాటుచేశారు. గణిత ఉపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, గాజుల రవి ఆధ్వరనయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు గణితమేళాలో నిరూపణలు చేయగా గ్రామస్తులు, ఎస్ఎంసీ సభ్యులు గణిత మేళాపట్ల సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం గణిత క్విజ్ నిర్వహించారు. అడ్లూరి నరసింహమూర్తి గణిత అష్టావధానాన్ని ఏర్పాటు చేసి అనేక అంశాలపై వేదగణితం యొక్క సులభసూత్రాలను జోడిస్తూ గణిత అష్టావధాన కార్యనరకమం ఆద్యంతం ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉత్సాహభరితరంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డు డీఈవో గణితం యొక్క అవసరాన్ని వివరించారు. అనంతరం గణిత టాలెంట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల దాత ముచ్చశ్యాం సుందర్‌రెడ్డి బహుకరించిన ఆర్‌డి.శర్మ పుస్తకాలను హరిత, సాత్విక, చరణ్‌తేజలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, జఫర్‌గడ్ ప్రధానోపాధ్యాయులు గణేష్‌రెడ్డి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

పాలకుర్తి, డిసెంబరు22 ప్రభాతవార్త :

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ప్రభుత్వ దేవాలయాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ఆలయాలను ఆధునీకరిస్తుందన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కళ్యాణకట్ట, గోశాల, రైలింగ్, రోడ్ల విస్తరణ పనులు, ఆర్చి పాలకుర్తి సోమయాజుల విగ్రహ పనులను ప్రాంగణంలో కాటేజెస్, రైలింగ్ పార్కింగ్ తదితర పనులను నిర్దేశించిన పనులు గుడువులోగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం విశాలంగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయన వెంట ఆలయ

## దేశంలో ఆకలి, నిరుద్యోగం పెరిగిపోయింది




జనగామ టౌన్, డిసెంబరు22 ప్రభాతవార్త :

మోడీ నేతృత్వంలో దేశంలో ఆకలి నిరుద్యోగం పెరిగిపోయిందని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షుడు మండల గట్టుమల్లు అధ్యక్షతన గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్ జనగామలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సదస్సులో పాల్గొన్న ఎన్.బాలమల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సదస్సులో బీకెఎంయు జాతీయ ఉపాధ్యక్షుడు టి.వెంకట్రాములు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్షపార్టీల నాయకులు ఎంపీలు పార్లమెంట్‌లో పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాధి చట్టాన్ని తీసుకవస్తే మోడీప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్, నల్లపెద్దమైసయ్య, బంటుపాండు, దండుగుల ఐలయ్య, మోతె వెంకటయ్య, పిట్టల కుమార్, బర్ల అంజయ్య, రడపాక సత్తయ్య, సముద్రాల రాజు, శాడ ఎల్లయ్య, సీపీఐ నాయకులు చొప్పరి సోమయ్య, నాగరాజు, దేవేంద్ర పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

బచ్చన్నపేట, డిసెంబరు22 ప్రభాతవార్త :

ఈనెల 24న సెయింట్ మేరీస్ హైస్కూల్ జనగామలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గురువారం బచ్చన్నపేట మండల కమిటీ సమావేశంలో టీఎస్ జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేశ్ మాట్లాడుతూ ఈ మహాసభలలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సదస్సుకు ముఖ్య వక్తగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి హాజరువతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గుండె కనకయ్య, బేతి శ్రీధర్,గొట్టె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తి కేంద్రం వినియోగించుకోవాలి

పాలకుర్తి, డిసెంబరు22 ప్రభాతవార్త :

రైతులందరు ఉత్పత్తి దారుల కేంద్రం వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘంలో ఉన్న రైతులందరికి నాణ్యమైన ఎరువులు, వితనతనాలు అందించడంతోపాటు మిగతా రైతులకు అందించాలని అన్నారు. ఇలాంటి చక్కటి అవకాశాన్ని అందరుకూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు22 ప్రభాతవార్త :

నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకుని గత 21రోజుల నుంచి వివిధ దశల వారిగా పోరాటం చేస్తున్న గుడిసెవాసులకు మద్దతుగా సీపీఎం పార్టీ మడల కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాజవరం గ్రామ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టివ్వాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ తరుపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్, ఇరుగు ఎల్లయ్య, ఎడ్ల శ్రీనివాస్, గంగరపు విష్ణు, ఇరుగురాజమ్మ, చిలుక లక్ష్మీ, మునిగల రాధిక, ఎడ్ల అనిత పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ప్రాథమిక బడి..

- నిలిచిపోయిన కిచెన్‌షెడ్ పనులు
- వర్షాకాలం విలవిల.. ఎండాకాలం వెలవెల..
- పెచ్చులూడి ఆందోళనలో విద్యార్థులు
- పాఠశాల పరిస్థితిపై అధికారులు స్పందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :

మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుని స్లాబ్ పెచ్చులూడి పడుతూ గోడలలో పగుళ్లు ఏర్పడి గదులలో కూర్చోడానికి విద్యార్థులు జంకుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్లుగడుస్తున్నా అంగన్‌వాడీ కేంద్రాల కొరకు బడి వెనుకాల గల పల్లెప్రకృతి వనంలో నిర్మాణ పనులు చేపట్టిన గదులు నిధులు లేక పిల్లర్లకు మాత్రమే పరిమితం కావడంతో పాఠశాల గదులను అంగన్‌వాడీ కేంద్రాలకు ఉపయోగించడం జరుగుతుంది. అదేవిధంగా నిధులు రాక కిచెన్‌షెడ్ నిర్మాణం పనులు జరిగి నిలిచిపోవడంతో స్టోరేజి రూమ్‌ను వంటగదికి ఉపయోగిస్తున్నారు. పాఠశాల పరిస్థితి శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లుతున్నారు. అసలే నిరుపేదలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించలేని పరిస్థితి ఏర్పడుతుందని పిల్లల చదువులు ఆగమ్యగోచరంగా తయారయ్యాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అదనంగా రెండు తరగతి గదుల నిర్మాణంతోపాటు వంటగది పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



**– వర్షాకాలం స్లాబ్ కురుస్తుంది..: సర్పంచ్ గోవింద్ ఆనందం**



పాఠశాల భవనం నిర్మించి దాదాపు 50సంవత్సరాలు గడుస్తున్నాయి. పాఠశాల గదులు శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడి పడుతున్నాయి. వానాకాలం వస్తే స్లాబ్ కురవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతి గదులలో కూర్చోడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు స్పందించి రెండు తరగతి గదులతో కూడిన నూతన భవన నిర్మాణం చేపట్టాలి.

**– నిధులు రాక పనులు నిలిచిపోయాయి..: వార్డుసభ్యులు జోగు లింగస్వామి**



వంటగది లేక స్టోరేజి రూమ్‌ను వంటగదికి ఉపయోగించడం జరుగుతుంది. వాస్తవానికి కిచెన్‌షెడ్, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులు ఈజీఎస్ ద్వారా చేపట్టడం జరిగింది. కానీ సరైన సమయంలో వాటికి కేటాయించిన నిధులు విడతల వారిగా రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. అధికారులు స్పందించి నిధులు విడుదల చేయిస్తే వంటగది పనులు పూర్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా వంట చేసే కార్యకర్తలు వంటకు సంబంధించిన నిత్యావసర సరుకులను కొనడానికి అప్పులుచేసి ఖర్చుచేస్తే సమయానికి డబ్బులు పడక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

# ఆదిలాబాద్ వార్త

## ఆదివాసీలకు మెరుగైన వైద్య సేవలు

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.వరుణ్‌రెడ్డి

*ఉట్నూర్, ప్రభాతవార్త:*




ఆదివాసీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి అన్నారు.గురువారం గుడిహత్నూర్ మండలంలోని ధరమడుగు గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించేందుకు వచ్చిన పీఓకు డప్పు వాయిద్యాలతో మహిళల నృత్యాలతో గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి పీఓ మాట్లాడారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు ప్రత్యేకమైన అన్నారు. చదువు తో పాటు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థులను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ మనోహర్, డాక్టర్ సాధన, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్, సుమనస్పతిరెడ్డి, అశోక్, దయానంద్, దేవన్న, గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి శృతి, డాక్టర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### - అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా అన్నారు. మండలంలోని బుద్ధనగర్ కాలనీ ఎంపీపీఎస్2, హర్కాపూర్‌తండాలో గల పాఠశాలలను డీఈఓ ప్రణీతతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు.. మనబడి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో హర్కాపూర్ సర్పంచ్ సేవంతబాయి, మండల విద్యాధికారి యు. నారాయణ, పాఠశాల చైర్మన్ శిలానంద్, ఎంపీడీఓ పుష్పలత, జేఈ రమేశ్, ఏఈ, అరిఫ్, మిర్జా, సంజీవ్ నాయక్ పాల్గొన్నారు.

## గురువులకు మంచి పేరును తీసుకురావాలి

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

ఉన్న సమయాన్ని వృథా చేయకుండా విద్యలో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ అమ్మానాన్నలకు గురువులకు మంచి పేరును తీసుకు రావాలని ప్రముఖ సినీ నిర్మాత హోమియోపతి వైద్యులు, సాయి వైకుంఠ ట్రస్టు చైర్మన్ రవికుమార్‌యాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సాయి వైకుంఠ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.30వేల విలువ గల డ్యూయల్ డెక్ బెంచీలను పాఠశాలకు ట్రస్ట్ చైర్మన్ విరాళంగా అందించారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉప సర్పంచ్ కాకర్ల ప్రశాంత్, పాఠశాల చైర్మన్ లింగన్న, కమలాకర్, రైతుబంధు అధ్యక్షులు వెంకటరెడ్డి, పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేందర్ యాదవ్, నర్రా నవీన్ యాదవ్, శివశక్తి యువజన సంఘం అధ్యక్షులు సంతోష్, ఉపాధ్యాయులు రమకాంత్, కుడాల రవీందర్, గ్రామస్తులు అగ్గిమల్ల గంగన్న, మల్లయ్య, అనిల్, జక్కుల రవీందర్, మల్లేష్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ నిరవధిక సమ్మె

*జైనథ్, ప్రభాతవార్త:*



తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ నిరవధిక సమ్మెకు డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ మద్దతు తెలిపారు.జైనథ్ మండల కేంద్రంలో గత తొమ్మిది రోజుల నుంచి నిరవధిక సమ్మెకు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్ మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మె చేయడానికి ప్రధానమైన ఐదు అంశాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. వచ్చే శీతాకాల సమావేశాలలో వీరి యొక్క డిమాండ్లను అసెంబ్లీలో ప్రతిపాదించడం కోసం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ద్వారా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నగేష్, సేవాదళ్ అధ్యక్షులు మోతిలాల్, జైనథ్ ఎంపీటీసీ కోడిచెర్ల సుదర్శన్, జైనథ్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పిడుగు స్వామి యాదవ్, భీమారెడ్డి, అల్లూరి అశోక్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే షాబీర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండడానికే న్యూట్రిషన్ కిట్లు

### -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



గర్భిణీలలో పోషక ఆహార విలువలు అవసరమని గ్రహించి సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తల్లిబిడ్డల సంరక్షనకు పోషక ఆహార విలువలు అందించే దిశగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రవేశ పెట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం పుత్లీబౌలిలోని అర్బన్ పీహెచ్‌సీ సెంటర్‌లో కేసీఆర్ న్యూట్రిషన్ ఫుడ్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణీలకు కిట్లను అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తల్లిబిడ్డ సంరక్షణ పట్టించుకున్న ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బండరి సతీష్, కౌన్సిలర్లు లక్ష్మణ్, సీనియర్ నాయకులు పండ్ల శ్రీనివాస్, సాజిద్‌ఉద్దీన్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ఉన్నత విద్యన అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*నేరడిగొండ, ప్రభాతవార్త:*



విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధి రోహించాలని జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్ ఆకాంక్షించారు. గురువారం మండల కేంద్రంలోని సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డేను కళాశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా జడ్పీటీసీ అనిల్ జాదవ్ ఎంపీపీ రాథోడ్ సజన్ తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూనియర్ విద్యార్థి విద్యార్థులకు సీనియర్ విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్‌తోపాటు ప్రిన్సిపాల్ సామ రాజ్ కిరణ్‌రెడ్డి కార్తీక్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

*జైనథ్, ప్రభాతవార్త:*



మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రవి హితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, గణిత కృత్యాలతో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే మాట్లాడారు. అతి చిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్ర హితామహుడుగా ఖ్యాతిగడించిన మహా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. అనంతరం సాంస్కృతిక, క్విజ్, ముగ్గుల పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యా కమిటీ చైర్మన్ పోలవేణి ఆడేల్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనిగెల నారాయణ, ఉపాధ్యాయురాళ్లు మంజుష, జ్యోతి, ఉపాధ్యాయులు నాందేవ్, కృష్ణమూర్తి, ఆడ పవన్, భవాని ఆనంద్, సాపయి ప్రకాష్, పెంటపర్తి ఊశన్న, ఛత్రపతి, సుంకరి వెంకటమ్మ, సాంబరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*



మండలంలోని ముత్నూర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై డి సునీల్ తెలిపారు. మండలంలోని ఒల్మద్రి గ్రామానికి చెందిన వెట్టి జైతు గురువారం ముత్నూర్ గ్రామంలో రోడ్డు దాటుతుండగా ఇంద్రవెల్లి వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న కేవల్‌సింగ్ బైక్‌తో ఢీ కొనడంతో వెట్టి జైతుకాలు విరిగిపోనట్లు తెలిపారు. బజార్‌హత్నూర్ మండలానికి చెందిన ద్విచక్ర వాహనం నడుపుతున్న కేవల్‌సింగ్‌కు కూడా తీవ్ర గాయాలైనట్లు ఆయన తెలిపారు. 108 అంబులెన్స్‌లో ఇద్దరికి జిల్లా కేంద్రం రిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి సునీల్ తెలిపారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



సహకార సంఘాల బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. పీఏసీఎస్ చైర్మన్‌లకు, సహకార బ్యాంకులో పని చేసే ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 40 విడుదల చేసింది. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ గురువారం డీసీసీబీ బ్యాంక్ కార్యాలయంలో కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్లు బాలూరి గోవర్ధన్, పురుషోత్తం యాదవ్, పరమేశ్వర్, గోవర్ధన్‌యాదవ్, పీఏసీఎసన చైర్మనులు పాల్గొన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండడానికే న్యూట్రిషన్ కిట్లు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



గర్భిణీలలో పోషక ఆహార విలువల అవసరమని గ్రహించి సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తల్లిబిడ్డల సంరక్షణకు పోషక ఆహార విలువలు అందించే దిశగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రవేశ పెట్టడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం పుత్లీబౌలిలో అర్బన్ పీహెచ్‌సీ సెంటర్లలో కేసీఆర్ న్యూట్రిషన్ ఫుడ్ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, కౌన్సిలర్లు లక్ష్మణ్, సీనియర్ నాయకులు పండ్ల శ్రీనివాస్, సాజిద్ ఉద్దీన్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## తిర్యానిలో ఘనంగ గణిత దినోత్సవం

### విద్యార్థులకు బహుమతులను పంపిణి చేస్తున్న ఉపాధ్యాయులు

తిర్యాని,ప్రభాతవార్త:



తిర్యాని మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము మాట్లాడుతూ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రంలో మన దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చిన మహా మేధావి అన్నారు. అతనిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవడం మన బాధ్యత అని అతను గణితశాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. తాము ఏదైన సాధించాలనే తపన విద్యార్థులకు ఉండాలని పట్టుదలతో ప్రణాళిక బద్దంగా ముందుకువెళ్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీధర్, నగేష్, ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, మంజుల, బేబిరాణి, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్ పాఠశాల యందు ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త :



మంచిర్యాల జిల్లాలోని గద్దెరాగడి నందు గల గ్రీన్‌వుడ్ ఉన్నత పాఠశాల మంచిర్యాల బ్రాంచ్‌లో గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ ఫోటోకి పూలమాల వేసి ప్రిన్సిపాల్ చంద్రమోహన్, ఆయూబ్‌లు ఇరువురు సత్కరించారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలను ప్రశంసించారు. దాదాపు రెండు వందల మంది లైవ్ మాడ్యూల్స్ పిల్లలు తయారు చేసి మాథ్స్ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. పాఠశాల సమన్వయకర్త కాంతి మార్గదర్శకాల ప్రకారం అందరు ఉపాధ్యాయులు రమేష్, లావణ్య, సౌజన్యలత మరియు స్కూల్స్ చైర్మన్ డా॥ జి. భరద్వాజ్ నాయుడు విద్యార్థులందరినీ ప్రశంసించారు.

## కిసాన్‌చౌక్‌కు నిర్మాణానికి భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



అందరికీ అన్నం పెట్టె అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని కిసాన్‌చౌక్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, ఫ్లోర్ లీడర్ సతీష్, కౌన్సిలర్లు అశోక్ స్వామి, నర్సింగ్, ప్రకాష్, నాయకులు శ్రీను, లాలా మున్న పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఏబీవీపీ నాయకుల మహాధర్నా

- గంటపాటు నిలిచిపోయిన రాకపోకలు
- ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తాలో ఏబీవీపీ నాయకులు గురువారం రోజు మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానకూడలిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 2200 కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, 300 నూతన గురుకుల భవనాలను నిర్మించి మౌళిక వసతులు కల్పించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫీజులను తగ్గించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక వసతులు పెంచి మధ్యాహ్నభోజనాన్ని అమలు చేయాలని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ధర్నా చేయడంతో గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

మందమర్రి టౌన్, ప్రభాతవార్త :



మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ... శ్రీనివాస్ రామానుజన్ డిసెంబర్ 22, 1887 మద్రాస్‌లో జన్మించారు. భారత ప్రభుత్వం 2012 లో పుట్టినరోజును గణిత దినోత్సవంగా జరుపుకోవాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టులు, నృత్యాలతో విద్యార్థులు అలరించి, బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంను ప్రిన్సిపల్ నవీన్‌కుమార్, డీన్. నాగేశ్వర్‌రావు, సి బ్యాచ్ ఇంచార్జి రమేష్‌బాబు, ప్రైమరీ ఇంచార్జి సునిత మరియు గణిత శాస్త్ర ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్ డిజియం జి. లక్ష్మణ్‌రావు, ఆర్.ఏ.ఎం.రాజు, ఎజిఎంసి కోటేశ్వర్ రావు, మందమర్రి శ్రీ చైతన్య స్కూల్ సిబ్బందిని విద్యార్థులను అభినందించారు.

# నిర్మల్ వార్త

## రుయ్యాడిలో అక్రమ దేశీదారు పట్టివేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని రుయ్యాడి గ్రామంలో దేశీదారు విక్రయాలు కొనసాగుతున్నాయని విశ్వసనీయ సమాచార మేరకు గురువారం ఆ గ్రామంలో దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన దివాకర్ అనే వ్యక్తి షాపులో 73 దేశీదారు బాటిళ్లు లభ్యమయ్యాయి. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంతో పాటు ఖోడద్, భరంపూర్, కజ్జర్ల పలు గ్రామాల్లో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మ్యాథమెటిక్స్ సంబంధించిన క్విజ్ పోటీలను గణితానికి సంబంధించిన అనేక రకమైన చార్టులు తయారు చేసి ప్రదర్శించారు. గణితం భాషలోని విద్యార్థులు వారి వారి పాఠశాలలో రంగోలి ముగ్గులు పోటీలను నిర్వహించుకున్నారు. పలు పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో తలమడుగు ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, భరంపూర్ ప్రధానోపాధ్యాయులు మహేందర్‌యాదవ్, ఖోడద్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, కజ్జర్ల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు రమకాంత్, వినోద్‌రెడ్డి, మురళీధర్, రాజేందర్, సుమలత, తలమడుగు ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న పాల్గొన్నారు.

## గణితమేళను అభినందనీయం

- తాళ్ళగురిజాల ఎస్సై రాజశేఖర్
- బెల్లంపల్లి సీఓఈలో ఘనంగా మ్యాథ్స్‌డే సెలబ్రేషన్స్

బెల్లంపల్లి, ప్రభాతవార్త :




ఆలోచనా త్మకంగా గణిత మేళను ఏర్పాటు చేయడం అభి.నందనీయమని తాళ్ళ గురిజాల ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. గురువారం రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సీఓఈ) బెల్లంపల్లిలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన గణితమేళాను ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.... భారతీయ మ్యాథమెటిషియన్ శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజైన డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటూ విద్యార్థులు స్ఫూర్తిపొందడం, కార్యక్రమాన్ని వినూత్న శైలిలో నిర్వహించడం సంతోషదాయకమన్నారు. దినోత్సవ సందర్భంగా గత మూడు రోజులుగా గురుకులంలో జూనియర్స్ సీనియర్స్ విభాగంలో వేరువేరుగా విద్యార్థులకు గణితంలో గమ్మత్తులు, నిత్య జీవితంలో గణిత అంశాలపై నిర్వహించిన వ్యాస రచన, వ్యకృత్వ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# జీసీసీ, సొసైటీ మేనేజర్లతో ఐటీడీఏ పీవో సమీక్షా సమావేశం



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జీసీసీ డివిజనల్ మేనేజర్లు మరియు సొసైటీల మేనేజర్లతో ఐటీడీఏ పీవో అంకిత్ (ఐఏఎస్) గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ (ఐఏఎస్) ఐటీడీఏ ప్రాంతాల వారిగా జీసీసీ పెట్రోల్ పంపుల పనితీరుపై సమీక్షించారు. పెట్రోల్ పంపుల్లో వ్యవసాయం లేదా వాణిజ్య విద్యుత్ సరఫరా, నిర్వహణ, అమ్మకాలు మొదలైన వాటి గురించి చర్చించారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఎన్‌పీడీసీఎల్ కి దరఖాస్తు చేసుకోవాలని మేనేజర్‌లను ఆదేశించారు. వ్యవసాయ ప్రయోజనం మరియు బ్యాకప్ ప్రయోజనం కోసం జనరేటర్లను ఉంచడం, ప్లెక్సీల ద్వారా ప్రకటనలు చేస్తూ అమ్మకాలు మెరుగుపరుచుకోవడం , యూనీ ఫోల్స్ బిగించడం రోడ్డు పక్కన పంపులపై రాత్రి సమయంలో అలంకరణ చేయడం, సొసైటీల వారిగా జీసీసీ డీఆర్ డిపోల పనితీరు, విక్రయాల కోసం సేకరించే వస్తువులు, డిపోలు తెరిచే సమయాలు తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే మొబైల్ యాప్‌ల ద్వారా సేల్స్‌మెన్ హాజరుపై రోజువారి మానిటర్, డిపో తెరవడంలో సమయపాలన పాటించాలని ఆదేశించారు. జీసీసీ వరి సేకరణ కేంద్రాల కేటాయింపు మరియు తెరవడం, ట్యాబ్ ఎంట్రీ వివరాలు, మిల్లులకు వరిని పంపడం మరియు కేటాయించిన అన్ని కేంద్రాలనఉ తెరవడం మరియు ట్యాబ్ ఎంట్రీలను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయడం, తేమ తనిఖీ చేయడం మొదైలన వాటిపై సమీక్షించారు. సీజన్‌లో మొవ్వా పువ్వు, విత్తనం మరియు గిరిజనులకు జీవనోపాధి కల్పించడానికి వారి నుంచి సేకరించేటప్పుడు అన్ని పూలు మరియు విత్తనాలు సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం కింద సబ్బు తయారీ యూనిట్ మరియు శానిటరీ నాప్‌కిన్, తయారీ యూనిట్ పనితీరుపై ఆరా తీశారు. మరియు వాటికి తగినంత ముడిసరుకును అందజేస్తూ విక్రయాలను మెరుగుపరచాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో డిఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్‌లు జె. దేవ్, బి. హరిలాల్, కె.సమ్మయ్య, ఆర్. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌ఆర్ స్థలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**- ప్రభుత్వ ఆసుపత్రి, మానేరు వంతెన నిర్మాణం సందర్శన**





**మల్హర్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తాడిచర్ల, కాపురం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలరీలో మౌలిక వసతుల కల్పనకు చేయనున్న అభివృద్ధి పనులు మూడు నెలల్లో పూర్తి చేసి నిర్వాసితులకు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలోని నిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ పునరావాస స్థలాన్ని వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..143ఇండ్లకు సంబంధించిన మౌళిక సదుపాయాల కల్పన కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సీసీ రోడ్డు, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, వాటర్ ట్యాంక్ నిర్మాణం, ప్రార్థన స్థలాల తదితర అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అలాగే త్వరలో మరో 80ఇండ్లకు సైతం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం తాడిచర్ల ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సిబ్బందికి క్వార్టర్స్ నిర్మాణంకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించి పలువురు గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం తాడిచర్ల మానేరు నిర్మాణం పనులను పరిశీలించారు. జనవరి మొదటి వారంలోగా అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేసి రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జెన్‌కో అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఆర్‌డిఓ శ్రీనివాస్, తహశీల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, జెన్‌కో అధికారులు, ఏఎమ్మార్ కంపెనీ ప్రతినిధి మల్లేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కళ్లాల వద్దనే కాంటాలు

**- రైతులను నిలువునా ముంచేస్తున్న దళారులు**

**- నియంత్రించే వారే కన్నెత్తి చూడరేందుకు..?**

**- కొనుగోలు కేంద్రం ఉన్న రైతుల ధాన్యం దళారుల పాలు**

**- ధాన్యం కేంద్రాల ఏర్పాటుపై అవగాహన లోపమే కారణమా**

**మహాముత్తారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన వరి ధాన్యం మధ్య దళారుల పాలు అవుతుందనే దానికి మహాముత్తారం మండలం జీలపల్లిలో మధ్య దళారులు కళ్లాల వద్దనే కాంటాలు నిర్వహిస్తుండడం నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి



మద్ధతు ధర పొందాలనే సదుద్దేశ్యంతో ఒపక్క ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న అవగాహన లేమితో అమాయక రైతులకు మధ్య దళారులు వలవేసి నిలువున ముంచుతున్నారు. దీన్ని ఆసరా చేసుకుంటున్న మధ్య దళారులకు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. దీంతో అమాయక రైతుల వద్ద ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి రూ.లక్షల్లో రైతుల సోమ్మును దోచేసుకుంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఇలాంటి తంతు నడుస్తుంది. ఇంతా జరుగుతున్న కానీ సంబంధిత అధికారులు మధ్య దళారుల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. దీంతో ఆయా గ్రామాల రైతులు అధికారులకు అమ్యామ్యాలు ముడుతున్నాయని గ్రామాల్లో జోరుగా చర్చ జరుగడం విశేషం. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులు మోసపోవద్దనే సదుద్దేశ్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రచారం నిర్వహిస్తున్న కానీ దాని అమలుకు నోచుకోవడం లేదనే చెప్పుకోవచ్చు. మారుమూల గ్రామాల్లో మధ్య దళారులు అమాయక రైతులను ఆసరాగా చేసుకొని పంటలు వేసుకునేందుకు పెట్టుబడుల రూపంలో కొంత డబ్బును ఎరవేసి వారిని తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నారని, దీంతో ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పంటను సాగు చేసి చివరికి మధ్య దళారులకు అప్పగిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారులు పెట్టుబడిదారులనే అమాయక రైతులు పెద్దగా చేస్తూ తమ డోక్కలను మాత్రం సాగదీసుకుంటూ కలోగంజో తాగి మిన్నకుండిపోతున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం కళ్లాల వద్ద కాంటాలు నిర్వహిస్తున్నా వారిని, మధ్య దళారులపై కొరడా ఝులిపించి శాఖ పరమైన గట్టి చర్యలు చేపడితేనే అమాయక రైతులకు న్యాయం చేసినట్లువుతుందని మహాముత్తారం మండల రైతాంగం కోరుతుంది.

# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి**

భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పోలీసు అధికారులు నేరాల నియంత్రణ, నేరాల చేధనలో సాంకేతికతను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో ఎస్‌పి నేరా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవపూర్, ఎస్‌బి సిఐలు రాజిరెడ్డి, పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్, వెంకట్, రాజేశ్వరరావు, జిల్లా పరిధిలోని ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో గురువారం ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేయబడిన మన ఊరు మన బడి కార్యక్రమంలో మోడల్ పాఠశాల రూపకల్పన కోసం విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖతో అధికారులతో పనుల పురోగతిని తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ములుగు జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు, ఏటూరునాగారం ఎఫ్. ఎల్ ఇంచార్జ్, విజయ్ సింహ్ రెడ్డి, పెయింటింగ్ కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి లకు మోడల్ పాఠశాలల పెయింటింగ్ పై పలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్లు అధికారుల ఫోన్ కాల్స్ స్పందించాలని తెలిపారు. పనుల పురోగతిని వాట్సాప్ గ్రూప్ ద్వారా అప్లోడ్ చేస్తున్నారని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ 10 జట్ల వివరాలను సమర్పించారు. పెయింట్ పని పురోగతి ఆన్‌లైన్ ద్వారా ఏ రోజుకారోజు అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, పంచాయతీ రాజ్ డి.ఈ రవీందర్, ఈడిఎం దేవెందర్, కాంట్రాక్టర్స్ విజయ్ సింహ్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## బల్దియా ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ సంబరాలు

**-కేక్ కట్ చేసిన డిప్యూటీ, అదనపు కమీషనర్లు**



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** యేసు క్రీస్తు బోధనలు సదా ఆచరణీయం అని బల్దియా నగర అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రీ-క్రిస్మస్ వేడుకల్లో భాగంగా బల్దియా ఉద్యోగులు సిబ్బంది (జేఏసీ) ఆధ్వర్యంలో గురువారం పోచమ్మమైదాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా అదనపు కమీషనర్ డిప్యూటీ కమీషనర్లు హాజరై కేక్‌కట్‌చేసి ముందస్తు అందరికీ క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దయ క్షమ గుణం కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులతో సంతోషంగా క్రిస్మస్ పండగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ తమ విధులను నిర్వహించాలని వారికి సూచించారు. అనంతరం సిబ్బంది ఏర్పాటు చేసిన విందులో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, సూపరింటెండెంట్ హబీబ్, పాస్టర్ కార్యవర్గ సభ్యులు, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్ధశ



చిట్యాల రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మహర్ధశ కలుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలం లోని నేరడ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, రూ. 23 లక్షల వ్యయంతో తాళ్లవెల్లంల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం, సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతుందన్నారు. నకిరేకల్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో గ్రామాలు, పట్టణాలు నిరాధరణకు, నిర్లక్ష్యానికి గుర య్యాయన్నారు. కరెంట్, నీళ్ల లేక లోవోల్టేజి సమస్యలు, పవర్ హాలిడేస్‌తో ఇబ్బందులు ఎదుర్కొన్నా మన్నారు. టిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నామన్నారు. అన్ని గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామన్నారు. కనీవిని ఎరుగని రీతిలో తెలంగాణలో అభివృద్ధి సాధించు కున్నామన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న బిజెపిని ఎదుర్కొనేందుకు జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ పార్టీని స్థాపించడం, ఎన్నికల సంఘం ఆమోదం తెలిపిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులు ఇవ్వకుండా కావాలని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సీఎం కెసిఆర్ దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలని దేశ ప్రజలందరూ కోరుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, వైస్ ఎంపిపి అలివేలు రాంరెడ్డి, సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్‌రెడ్డి, జనగాం రవీందర్‌గౌడ్, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, ఎంఈవో కూకుట్ల నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షం, ఉయ్యాల సత్తయ్యగౌడ్, సుంకరి యాదగిరిగౌడ్, జనగాం నరసింహగౌడ్, నకిరేకంటి శివ, జోగు చంద్రమౌళి పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఆలేరుటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



క్రిస్మస్ పర్వదినాన్ని సందర్భంగా పేద క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన కొత్త దుస్తులను (క్రిస్మస్ కానుకలు) గురువారం ఆలేరు ఎమ్మెల్యే ప్రబుత్య విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మూటకొండూరు జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, తోటకురి అనురాధ, ఎంపీపీ పైల ఇందిరా, మోత్కూర్ ఎంపీపీ అమరావతి పాల్గొన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి రూ. 2లక్షలతో క్రిస్మస్ కానుకలను కెసిఆర్ ప్రభుత్వం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండుగలు నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, కోఆప్షన్ మెంబర్ బ్యూలా రాణి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, అన్నందం, ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్, ముద్దిగొండ శ్రీకాంత్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

## బిజెపికి రైతులు గుణపాఠం చెప్తారు : ఎమ్మెల్యే

ఆలేరుటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



బీజేపీకి రైతులు గుణపాఠం చెప్తారు అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సునీత మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉపాధి హామీ పనులపై దుష్ప్రచారానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యాదాద్రి బువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం చేసే ఆందోళన కార్యక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రైతులకు బావుల వద్ద వడ్లు ఎండ బెట్టుకోవడానికి కల్లాలు ఏర్పాటు చేసుకుంటే కేంద్రం బిల్లులు ఇవ్వను అనడం, తెలంగాణ రైతులపై కుట్ర పెట్టుకోవడం ఏంటి అని విమర్శించారు. బావి మోటార్లకు మీటర్లు పెట్టడం వల్ల కేంద్రం రైతుల కడుపు కొడుతుందని గతంలో బిఆర్ఎస్ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ నికి అనుసంధానం చేయాలని చెప్పిన కేంద్రం పట్టించు కోలేదన్నారు. వీటన్నిటికి నిరసనగాకేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నిరసనగా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మూట కొండూరు జడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, మోర్తాల రమణ రెడ్డి, పత్తి వెంకటేష్, ఆలేటి అనిల్, ఆడెపు బాలస్వామి, చీమ్మి శివ మల్లు, ముదిగొండ శ్రీకాంత్, ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

తుంగతుర్తి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌తో ప్రమాదవశాత్తు మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తూర్పు గూడ గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై డానియల్ తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గూడెం గ్రామానికి చెందిన సముద్రాల మంగమ్మ(45) తన వ్యవసాయ పనుల నిమిత్తము పొలం దగ్గరికి వెళ్లి ఇంటికి రాగా వంటింట్లో ఉన్న రేకుల పైకప్పుకు టిఫిన్ బాక్స్ తగిలించింది. ఈ క్రమంలో టిఫిన్ బాక్స్ అందుకునే సమయంలో రేకులకు విద్యుత్తు ప్రవహించడంతో విద్యుత్ షాక్కు గురై అక్కడ కుప్పకూలింది. దీంతో ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించిందని తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు కలడు. మృతురాలి భర్త సముద్రాల లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తము ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదకరంగా రహదారులు

మోతె, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని విభలాపురం, కరక్కాయలగూడెం, ఉర్లుగొండ, సర్వారం, రాయికుంట తండాకు వెళ్ళు ప్రధాన రహదారులు గుంతల మయంగా మారాయి. దీంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రహదారులపై రైతులు గుంతలు తవ్వి పైపులైను అమరుస్తున్న పట్టించుకోకపోవడంతో భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. ఉర్లుగొండ గ్రామం నుంచి ఆత్మకూరు మండలం కు , తిరుమలాయపాలెం మండలంకు తరచూ వివిధ గ్రామాల నుంచి ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఇరు మండలాలకు ఈ రహదారి దగ్గరగా ఉండడంతో వేరే గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తుందని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారులకు ఇరువైపున పొలాల నుంచి నీరు ప్రయాణిస్తున్నడంతో భారీ వాహనాలు ,ఇసుక ట్రాక్టర్లు వెళ్లి గుంతలు ఏర్పడ్డాయి. ఇకనైనా అధికారులు స్పందించి తక్షణమే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించి రహదారులు తవ్వకుండ చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

శాలిగౌరారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ నేడు మండలంలో పర్య టించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మాదారం గ్రామ బిసి సెల్ అధ్యక్షుడు అనంతుల సత్యనారాయణను, తుడిమిడి గ్రామంలోని ఆలేటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ అనసూర్యమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నల్లగొండ టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయితీలకు విడుదల చేయకుండా వివక్ష చూపడంతో పాటు రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వ వివక్షతను నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం ధర్నా నిర్వహించనున్న ప్రాంతాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ ద్వారా రైతు కల్లాలకు ఉపయోగించిన నిధులను వెనక్కి ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నామన్నారు. ఈ ధర్నాలో జిల్లా ముఖ్య నాయకులు, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, అధికార ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## జాతీయ సబ్ జూనియర్ బాలికల కబడ్డి జట్టుకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థినులు

నిడమనూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 27, 28, 29 తేదీలలో జార్ఖ ండ్ రాష్ట్రంలో జరగనున్న జాతీయ సబ్ జూనియర్ బాలికల కబడ్డి పోటీలలో పాల్గొననున్న తెలంగాణ రాష్ట్ర కబడ్డి జట్టుకు నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న షేక్ ఆయేషా, నాదెండ్ల కీర్తిలు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను ఫిజికల్ డైరెక్టర్ బెజవాడ గిరి, వరప్రసాద్‌లను పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత, అధ్యాపకులు అభినందించారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటన

నడిగూడెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. రైతుల వ్యవసాయ పొలాల్లో నాట్లు వేసే విధానాన్ని పరిశీలించారు. వరి సాగులో రైతులు అనుసరించే వ్యవసాయ పద్దతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపా ధ్యాయులు వరి నాట్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, సాయమ్మ, స్వాతి, సిహెచ్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

అనంతగిరి, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని అనంతగిరి, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనపు గదుల నిర్మాణానికి రూ. 24 లక్షలు నిధులు మంజూరు చేయించిన నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కేంద్ర ప్రభుత్వ సంస్థ నుండి హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధుల కోసం ఎంపి అభ్యర్థించడంతో 38 పనులకు గాను రూ. 5.77 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన చలిగంటి పుల్లయ్య-స్వప్నల గృహంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా స్థానిక పాస్టర్ రెవరెండ్ పి. ఇమ్మానియేల్ పాల్గొని మాట్లాడుతూ లోకంలోని ప్రజలందరినీ రక్షించడానికి జన్మించాడని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ప్రేమ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్యాండిల్ లైట్ సర్వీస్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంఘ సబ్యులు గాబ్రియేల్, శ్రీను, అంజి, రాజు, సైదులు, కొర్నెలి, దానియేలు, వంశీకృష్ణ, సంధ్య, ధనమ్మ, సరిత, శ్రీలేఖ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** కరీంనగర్ నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు.గురువారం కరీంనగర్ నగరపాలక సంస్థ 1,2వ డివిజన్ పరిధిలో 30 లక్షలతో పలు అభివృద్ధి పనులకు,నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సమైక్య పాలనలో అభివృద్ధికి తెలంగాణ నోచుకోలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రధానంగా కరీంనగర్ నియోజకవర్గంలో రహదారులతో పాటు,అంతర్గత రహదారులు డ్రైనేజీ,మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. 5 దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిన కరీంనగర్ రూపురేఖలను, 8 సంవత్సరాల స్వయం పాలనలో మార్చుశామన్నారు. నగరంలోని ఏ డివిజన్‌లో చూసిన అభివృద్ధి పనులు వేగవంతంగా కొన సాగుతున్నాయని పేర్కొన్నారు.కేబుల్ బ్రిడ్జీ,మానేరు రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.రాబోయే 6 నెలల కాలంలో, నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి,ప్రజలను ఓట్లు అడుగుతానని అన్నారు.నగర వాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వందలాది కోట్ల రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇప్పటి వరకు నగరంలోని 60 డివిజన్లలో చేపట్టిన పనుల్లో 60 శాతానికి పైగా పూర్తయ్యాయని వెల్లడించారు. మిగతా పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామనీ చెప్పారు.నగర ప్రజలకు 24 గంటల తాగు నీటి సరఫరా, కరెంట్, మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ కొమ్ము భూమన్న, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం పరిశీలించారు. లక్ష్మీగణపతి కాంప్లెక్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో చేపడుతున్న బస్తీ దవాఖాన నిర్మాణం పనులను, కళ్యాణకట్ట, ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 లక్షల రూపాయలతో ఈ బస్తీ దవాఖాన నిర్మిస్తున్నట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలతో త్వరితగతిన అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆలయం ముందు ఉన్న రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు నిర్మించే అంశంపై మున్సిపల్, ఆలయ అధికారులతో కలెక్టర్ చర్చించారు. చివరగా కలెక్టర్ ఆలయంలోని ధర్మగుండం, కళ్యాణకట్టలను పరిశీలించారు. మహాశివరాత్రికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ధార్మిక క్షేత్రానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సైనేజ్ బోర్డులను ఏర్పాటు చేయాలని, తెలంగాణ తల్లి జంక్షన్‌ను మోడల్‌గా తీర్చిదిద్దాలని, మూలవాగు వద్ద ఉన్న ఓపెన్ జిమ్‌కు పెయింటింగ్ వేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయ సమీపంలో గల నటరాజ్ విగ్రహానికి పెయింటింగ్ వేయాలని, నందీశ్వర కాంప్లెక్స్‌లో భక్తులు బోనాలు వండుకోవడానికి గదుల్లో కాకుండా వేరుగా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలో సుమారు నాలుగు గంటల పాటు జిల్లా కలెక్టర్ సుధీర్ఘ పర్యటన చేసి, అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వచ్చే మహాశివరాత్రికల్లా వేములవాడ పట్టణాన్ని కొత్తగా, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్శనలో ఆర్డీవో పవన్ కుమార్, నీటి పారుదలశాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సెస్ ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌ల డిస్ట్రిబ్యూషన్‌కు తగిన ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**వేములవాడ, ప్రభాతవార్త :** ఈ నెల 24న జిల్లా వ్యాప్తంగా జరగనున్న సెస్ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్‌తో కలిసి వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్‌కు చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెస్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 252 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. దీనికోసం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, శుక్రవారం ఉదయం 8 గంటల నుండి బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్ మొదలవుతుందని తెలిపారు. మొదటగా ఎవరికి ఏ బూత్ కేటాయించారో తెలపడానికి సరిపడా సిబ్బంది అందుబాటులో ఉన్నారని, బూత్ స్థాయిలో మొత్తంగా 750 మంది సిబ్బందిని కేటాయించడం జరిగిందని, వీరితో పాటు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది కూడా ఉంటారని అన్నారు. బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్ కోసం 40 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 26వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఇదే కళాశాలలో ఉంటుందని, ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిఘా నేత్రాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. అంబులెన్స్, ఫైర్ ఇంజన్‌లు ఈ కేంద్రంలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్శనలో ఆర్డీవో పవన్ కుమార్, జిల్లా సహకారశాఖ అధికారి బుద్ద నాయకుడు, సెస్ ఎండీ రామకృష్ణ, తహశీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు ఉన్నారు.

**సెస్ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ:** వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సెస్ ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం సందర్శించారు. అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.



# సెస్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే 33 కోట్ల అవినీతిని కక్కిస్తాం

- కేసీఆర్‌కు అహంకారం పెరిగింది
- టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరు నెలల కంటే ఎక్కువ ఉండదు
- రాబోయేది బిజెపి ప్రభుత్వమే
- వేములవాడలో కార్యకర్తల సమావేశంలో బండి సంజయ్



**వేములవాడ, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న సెస్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే సెస్‌లో జరిగిన 33 కోట్ల అవినీతిని కక్కిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. వేములవాడ పట్టణంలో గురువారం బండి సంజయ్ భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబానికి అహంకారం మదం ఎక్కువైందన్నారు. ఎమ్మెల్యే తండ్రి ఏర్పాటు చేసిన సెస్‌లో అవినీతి పేరుకుపోతున్నా ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సెస్‌ను ముంచిందే బీఆర్ఎస్ పార్టీ అని, సీఎం దగ్గర కూసొని సెస్‌లో అవినీతిపై చర్చించాలని, మీ తండ్రి ఆశయాలను తుంగలో తొక్కి నువ్వు ఏమి చేస్తలేవు అని విమర్శించారు. మునుగోడులో ఒక్కో బూత్‌కు ఒక్కో ఎమ్మెల్యేని పెట్టిండ్రు, మాకు ఎమ్మెల్యేలు లేకున్నా ప్రజలు కార్యకర్తల బలం ఉందన్నారు. సెస్‌కు ఇవే లాస్ట్ ఎన్నికలు అని ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే రాబోయే కాలంలో విద్యుత్‌శాఖలో కలుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న అభ్యర్థులు కరువయ్యారని, కాంట్రాక్టర్ల కమీషన్ కోసమే అన్ని పనులకు టెండర్లు పెడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న తనను చెప్పుతో కొడతా అన్నారు, కేటిఆర్‌కు మదం ఎక్కువైందని, కేసీఆర్ కుటుంబానికి అహంకారం ఎక్కువైందన్నారు. సెస్‌లో జరిగిన 33 కోట్ల అవినీతిని కక్కించి అందరిపై విచారణ చేయిస్తామన్నారు. బిఆర్ఎస్ గెలిస్తే రైతులకు మీటర్లు పెడతారన్నారు. కేసీఆర్ డిప్రెషన్‌లో ఉన్నారని, నేను గెలిచిన తర్వాత 2 సంవత్సరాలు కరోనా కాలమే ఉందన్నారు. రాజన్న, కొండగట్టు ఆలయాని ్న కేంద్ర ప్రభుత్వం ప్రసాదం స్కీంలో చేర్చుతా అంటే కేసీఆర్ ప్రభుత్వం అప్రూవల్ ఇస్తలేదని పేర్కొన్నారు. రాజన్న ఆలయాన్ని 400 కోట్లతో అభివృద్ధి చేస్తానని 4 ఏళ్లయినా ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. బద్దిపోచమ ్మ ఆలయాన్ని పేద భక్తుల కానుకలతో అభివృద్ధి జరుగుతుంటే మేం అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సెస్ నష్టాల్లో కూరుకుపోవడానికి కారణం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. సెస్‌ను కాపాడటానికి ప్రజలకు న్యాయం చేయడానికే ఎన్నికల్లో బిజెపి పోటీచేస్తుందన్నారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేసీఆర్ ప్రభుత్వం 6 నెలలు కంటే ఎక్కువ ఉండదని అన్నారు. డ్రగ్స్ తీసుకుని ట్రీట్మెంట్ తీసుకున్న తర్వాత టెస్టులు చేసుకో చేసుకో అంటున్నాడు. కేటీఆర్ నీ భాష మార్చుకో.. నాకు మీలాగా తిట్లు రావు అన్నారు. బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా డబ్బులు మద్యం పంచినా బిజెపియే గెలుస్తుందన్నారు. బెంగుళూరు, హైదరాబాద్ డ్రగ్స్ కేసు బయటకు తీస్తే కేటిఆర్ దోస్తులు బయటకు వస్తారు.. దీంతో కేటిఆర్ డ్రగ్స్ సంగతి తెలుస్తది అన్నారు. తెలంగాణలో 24 గంటల కరెంటు రావడం లేదని, మిడ్ మానేరు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాడుతుందన్నారు. సెస్ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మాజీ జడ్పీటీ చైర్‌పర్సన్‌లు తుల ఉమ, తీగల రవీందర్‌గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు, ఎర్ర మహేష్, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



